



# విజయభాను

45 వ వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, శుక్రవారం 10-06-2022 | VIJAYABHANU DAILY ✱ VISAKHAPATNAM | సంపుటి : 45 సంచిక : 225 పేజీలు : 08 వెల : 1 రూపాయి


## వ్యవసాయ రంగంలో అత్యాధునికతకు పెద్దపీట

### ఆర్బీకేల్లో డ్రోన్లను తీసుకువస్తున్నాము : ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి



తాడేపల్లి (విజయభాను న్యూస్) : : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన రాష్ట్రస్థాయి బ్యాంకర్స్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, వివిధ బ్యాంకుల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ కోవిడ్ కారణంగా తలెత్తిన ఆర్థిక ఒడిదుడుకులు దేశ ఆర్థికాభివృద్ధి గమనాన్ని దారుణంగా దెబ్బతీశాయి. కోవిడ్ ప్రభావం తగ్గుతున్న కొద్దీ తిరిగి ఆర్థిక వ్యవస్థ కోలుకునే సంకేతాలు బలంగా కనిపిస్తున్నాయి. 2021-22లో దేశ జీడీపీ రూ.237 లక్షల కోట్లు కాగా, ప్రస్తుత ధరల సూచీ ప్రకారం జీడీపీ వృద్ధి అంచనా 19.5శాతంగా ఉంది.

అయితే అంతకంతకూ పెరుగుతున్న ద్రవ్యోల్బణం, అంతర్జాతీయంగా ఉన్న భౌగోళిక రాజకీయ ఘర్షణలు, దీనికారణంగా వస్తున్న ఒత్తిళ్లతో ముడిచమురు, బొగ్గు ధరలు విపరీతంగా పెరిగాయి. ఫలితంగా సరుకుల ధరలు కూడా విపరీతంగా పెరిగాయి. ఈ ఏడాది ఏప్రిల్‌లో ద్రవ్యోల్బణం 7.79శాతానికి చేరిందని కేంద్ర గణాంకాలశాఖ వివరాలు వెల్లడించింది. గత 8 ఏళ్ల వ్యవధిలో ఇదే అత్యధికం. నిరాశ కలిగించే మరొక విషయం ఏంటంటే... గ్రామీణ ప్రాంతాల్లో కూడా ద్రవ్యోల్బణం అత్యధికంగా 8.38శాతం ఉంది. ఈ కారణాల వల్ల రిజర్వ్ బ్యాంకు మే 6న నగదు నిల్వల నిష్పత్తిని 50 బేసిక్ పాయింట్లు పెంచింది. అలాగే రెపోరేటును 40 బేసిక్ పాయింట్లు పెంచింది. జూన్‌లో దీన్ని మరో 50 బేసిక్

తరువాయి 2లో..

## అమరావతిలో వైభవంగా శ్రీవారి ఆలయ మహాసంప్రోక్షణ

- శిలాఫలకాన్ని ఆవిష్కరించిన విశాఖ శారద పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి స్వామి వారు
- గవర్నర్ శ్రీ బిశ్వభూషణ్ హరించందన్,టీటీడీ చైర్మన్ వైవి.సుబ్బారెడ్డి
- శాస్త్రోక్తంగా వైదిక క్రతువులు





అమరావతి (విజయభాను న్యూస్) : గుంటూరు జిల్లా వెంకటపాళెంలో టీటీడీ నూతనంగా నిర్మించిన శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో గురువారం ఉదయం 7.50 నుండి 8.10 గంటల నడుమ మిథున లగ్నంలో శాస్త్రోక్తంగా మహాసంప్రోక్షణ జరిగింది. ఇందుకు సంబంధించిన శిలాఫలకాన్ని విశాఖ శారద పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి స్వామి వారు, శారదా పీఠం ఉత్తరాధికారి శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామి వారు, గవర్నర్ బిశ్వభూషణ్ హరించందన్, టీటీడీ చైర్మన్ వైవి.సుబ్బారెడ్డి ఆవిష్కరించారు. అంతకుముందు ఉదయం 4.30 నుండి 6.30 గంటల వరకు

తరువాయి 2లో..

## జగన్‌కు అంత నమ్మకముంటే ఇప్పుడే ఎన్నికలకు వెళ్లాలి

### తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు



అమరావతి : వచ్చే ఎన్నికల్లో వైకాపాకు 175 స్థానాలు ఎందుకు రాకూడదంటూ ఆ పార్టీ అధినేత, సీఎం జగన్ చేసిన వ్యాఖ్యలపై తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు స్పందించారు. 175 అసెంబ్లీ స్థానాల్లో వైకాపా గెలుస్తుందనే నమ్మకం జగన్‌కు ఉంటే ఇప్పుడే ఎన్నికలకు వెళ్లాలని.. గవర్నర్‌ను కలిసి ప్రభుత్వాన్ని రద్దు చేస్తున్నట్లు ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో

తరువాయి 4లో..

## తిరుపతిలో రెండు ప్రత్యేక కోర్టులను ప్రారంభించిన సీజేఐ



**తిరుపతి, (విజయభాను న్యూస్) :** ఎర్ర చందనం అక్రమ రవాణా కేసుల విచారణ నిమిత్తం ఏర్పాటైన రెండు ప్రత్యేక కోర్టులను సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ ఇవాళ ప్రారంభించారు. తిరుపతిలోని ఆల్ ఇండియా రేడియో కార్యాలయం సమీపంలోని తుడా కాంప్లెక్స్‌లో ఈ కోర్టులు ఏర్పాటయ్యాయి. ప్రారంభోత్సవం అనంతరం జస్టిస్ ఎన్వీ రమణ ఎస్వీ యూనివర్సిటీలోని సెనేట్ హాల్‌కు బయలుదేరి వెళ్లారు.

అక్కడ జిల్లా న్యాయమూర్తులతో ఏర్పాటు చేసిన సదస్సులో ఆయన పాల్గొంటారు. అనంతరం ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన అవార్డులు ప్రదానం చేయనున్నారు.

## రోడ్డుపై వ్యాపారం చేస్తున్న వ్యాపారులను రైతు బజారులోని షాపులకు పంపండి

### - జీవిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : రోడ్డును ఆక్రమించిన కాయగూరల వ్యాపారులను వారికి కేటాయించిన స్టాల్స్ కు పంపించాలని జీవిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ తెలిపారు. గురువారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా జోన్-4 లోని రామకృష్ణ రైతు బజార్, పండ్ల మార్కెట్ ను సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, రైతులకు కేటాయించిన స్టాల్స్ కాకుండా రోడ్లను

తరువాయి 4లో..




## వినూత్న విధానాలతో ఆశాజనక ఫలితాలు

### యాస్పిరేషనల్ డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం సౌత్ జోన్ మీట్ లో కలెక్టర్ డా. ఎ.మల్లికార్జున వెల్లడి

### సోషల్ మీడియా వేదికగా నిర్దేశిత అంశాలపై ప్రజలకు అవగాహన, విస్తృత ప్రచారం




విశాఖపట్నం (విజయభాను న్యూస్) : వినూత్నమైన పద్ధతులు, విధానాలు అవలంబించడం ద్వారా వివిధ సామాజిక అంశాల్లో ఆశాజనక ఫలితాలు సాధించామని జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున పేర్కొన్నారు. స్త్రీ, శిశు సంక్షేమానికి సంబంధించిన అన్ని అంశాలకు ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధి ఫలాలు అందుకున్నామని అన్నారు. యాస్పిరేషనల్ డిస్ట్రిక్ట్ ప్రోగ్రాంలో భాగంగా అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టామని సమస్య మూలాలకు వెళ్లి పరిష్కారం కనుక్కున్నామని వివరించారు. నీతీ ఆయోగ్ యాస్పిరేషనల్ డిస్ట్రిక్ట్ ప్రోగ్రాంలో భాగంగా గురువారం స్థానిక నోవోటెల్ హెూటల్ లో జరిగిన సౌత్

తరువాయి 2లో..

# ఎంపీ విజయసాయి రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన పద్మావతి



తాడేపల్లి (విజయభాను న్యూస్): వరుసగా రెండోసారి వై ఎస్ ఆర్ సి పి తరపున రాజ్యసభ సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన వి విజయసాయి రెడ్డిని తాడేపల్లి తన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఏపీ కళింగ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బెందాళం పద్మావతి బాలకృష్ణ దంపతులు.

# 23 నుంచి కృత్రిమమేధపై గీతం ఎఫ్.డి.పి

సాగర్‌నగర్ (విజయభాను న్యూస్) : సమాచార సాంకేతిక రంగంలో కృత్రిమమేధ మరియు మెషిన్ లెర్నింగ్ ప్రయోజనాలపై గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, ఎన్.ఐ.టి వరంగల్ లోని ఎలక్ట్రానిక్స్ అండ్ ఐసిటి అకాడమితో కలసి వారం రోజుల పాటు అధ్యాపక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ వి.బి.ఎస్.శ్రీలత ఇందిరాదత్ తెలిపారు. ఇంజనీరింగ్ కళాశాలలో పనిచేసే అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు, పరిశ్రమలలో పనిచేస్తూ నైపుణ్యాలను పెంచుకోవాలనుకునే వారు ఈ శిక్షణకు హాజరు కావచ్చునన్నారు. శిక్షణా కార్యక్రమంలో సీట్ల సంఖ్య పరిమితంగా ఉన్నందున ముందు వచ్చిన వారికి ముందు ప్రాతిపదికన ప్రవేశం కల్పిస్తామన్నారు. జూన్ 23 నుంచి 30వ తేది వరకు జరిగే ఈ ఫ్యాకల్టీ డవలప్‌మెంట్ కార్యక్రమంలో పాల్గొనదలచిన వారు జూన్ 20వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవలసి ఉంటుందన్నారు. పూర్తి వివరాల కోసం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగాన్ని సంప్రదించాల్సిందిగా కోఆర్డినేటర్ సూచించారు.

# డిజిటల్ లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం

- విద్యార్థుల చేతులమీదుగా ప్రారంభింపచేసిన వీసీ పి.వి.జి.డి ప్రసాద రెడ్డి



ఆంధ్రవిశ్వవిద్యాలయం (విజయభాను న్యూస్) : ఆంధ్రవిశ్వవిద్యాలయం సైన్స్ కళాశాల గణితశాస్త్ర విభాగంలో నూతనంగా ఏర్పాటు చేసిన డిజిటల్ లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబ్‌ను గురువారం ఉదయం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి ప్రారంభించారు. విద్యార్థుల చేతుల మీదుగా వీటిని ప్రారంభింపచేయడం విశేషం.విద్యార్థులకు మెరుగైన మౌళిక వసతుల కల్పనలో భాగంగా వీటిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా నూతన సాంకేతికతలపై వారికి తర్ఫీదును ఇవ్వడం జరుగుతోందన్నారు. ప్రతీ విద్యార్థిని భాగస్వామిని చేస్తూ మెరుగైన జ్ఞానాన్ని అందించే దిశగా కృషిచేస్తున్నామన్నారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, ప్రిన్సిపాల్స్ ఆచార్య కె.శ్రీనివాస రావు, వి.విజయలక్ష్మి, టి.శోభశ్రీ పాలక మండలి సభ్యురాలు ఆచార్య ఏ.క్రిష్ణమంజరి పవార్, గణిత శాస్త్ర విభాగాధిపతి జి.నానజి రావు, విభాగ ఆచార్యులు పి.డి.ఎన్ శ్రీనివాస్, అనూరాధ కామేశ్వరి, విశ్రాంత ఆచార్యులు జి.చక్రధర రావు, కె.పి.ఆర్ శాస్త్రి, కె.కె.ఎం శర్మ, జి.వి రవీంద్రనాథ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

**తరగతుల పరిశీలన....**

కార్యక్రమం అనంతరం వీసీ అప్లయిడ్ మేథమేటిక్స్ విభాగాన్ని సందర్శించి, విద్యార్థులతో మాట్లాడారు. మెదటి సెమిస్టర్ పరీక్షలు ఎలా రాసారు, తరగతులు బాగా జరుగుతున్నాయా అనే అంశాలు అడిగి తెలుసుకున్నారు.

స్టాటస్టిక్స్ విభాగంలో నూతనంగా నిర్మిస్తున్న టాయిలెట్స్, విద్యార్థినులు వెయిటింగ్ హాల్‌లు పరిశీలించారు. పనుల ప్రగతిని ఇంజనీరింగ్ అధికారులతో కలసి పరిశీలించారు. పలు సూచనలు చేశారు.

మొదటి పేజీ తరువాయి

# వినూత్న విధానాలతో ఆశాజనక ఫలితాలు




జోన్ మీట్లో కలెక్టర్ మల్లిఖార్జున పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.

యాస్పిరేషనల్ డిస్ట్రిక్ట్స్ ప్రోగ్రాంలో భాగంగా జిల్లాలో చేపట్టిన వివిధ చర్యల గురించి వివరించారు. స్త్రీ, శిశు సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇచ్చామని, అంగన్ వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులకు, చిన్నారులకు పౌష్ఠికాహారం అందజేసినట్లు చెప్పారు. నిర్దేశిత లక్ష్యాలను చేరుకునేలా క్షేత్ర స్థాయి సిబ్బందికి సోషల్ మీడియా వేదికగా అవగాహన కల్పించి ఆశాజనక ఫలితాలు సాధించినట్లు పేర్కొన్నారు. నాడు - నేడు ద్వారా అదనపు అనగన్ వాడీ కేంద్రాలు అందుబాటులోకి రావడంతో మరిన్ని నాణ్యమైన సేవలు అందించగలిగామని వివరించారు. గర్భిణుల, చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించామని, ప్రాథమిక విద్యకు ప్రాధాన్యత ఇచ్చామని వెల్లడించారు. నీతి అయోగ్ నిర్దేశించిన ప్రతి అంశానికీ ప్రాధాన్యత ఇస్తూ ఉత్తమ ఫలితాలు సాధించామని పేర్కొన్నారు. ముందుగా జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాలకు సంబంధించిన 11 జిల్లా కలెక్టర్లు ఆయా జిల్లాల్లో మహిళా శిశు సంక్షేమంలో సాధించిన ప్రగతిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర స్త్రీ, శిశు సంక్షేమ అభివృద్ధి శాఖ మంత్రి డా. మంజుపర మహేంద్ర భాయ్, రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ అభివృద్ధి శాఖ మంత్రి ఉషా శ్రీ చరణ్, ప్రిన్సిపాల్ సెక్రెటరీ అనురాధ, జిల్లా పరిషత్ ఛైర్మన్ సుభద్ర, రాష్ట్ర మహిళా కమీషన్ ఛైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ, నీతి ఆయోగ్ యాస్పిరేషనల్ డిస్ట్రిక్ట్స్ మిషన్ డైరెక్టర్ రాకేష్ రంజన్, పార్లమెంటు సభ్యులు బివి సత్యవతి, ఎమ్మెల్సీ మాధవ్, జిల్లా కలెక్టర్లు, మహిళా సంక్షేమ శాఖ సంచాలకులు డా. ఎ.సిరి, జిల్లా స్థాయి అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ ఆర్ జలకళ పనులు వేగవంతం చేయండి

## ఉపాధి హామీ పనులు కల్పించాలి

- పంచాయతీ రాజ్ శాఖ ముఖ్యకార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది -




శ్రీకాకుళం : జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా వీలైనంత ఎక్కువ మందికి పనులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీ రాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి గోపాల కృష్ణ ద్వివేది జిల్లా కలెక్టర్లను కోరారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం, జల జీవన్ మిషన్, జగనన్న స్వచ్ఛ సంకల్పం, వై.ఎస్.ఆర్ జలకళ, పన్నులు వసూలు తదితర అంశాలపై పంచాయతీ రాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి గురువారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రగతి నివేదికలు పక్కాగా ఉండాలని ఆయన ఆదేశించారు. జల జీవన్ మిషన్ పనులు మరింత వేగవంతం చేయాలని కోరారు. జగనన్న భూ హక్కు పనులపై సమీక్షించిన ఆయన పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ మాట్లాడుతూ జిల్లాలో రైతు భరోసా కేంద్ర భవన నిర్మాణాలు వేగవంతంగా జరుగుతున్నాయని, వాటికి చెందిన బిల్లులు చెల్లింపులు చేయవలసిఉందని తెలిపారు. ఈ విషయమై పంచాయతీ రాజ్ కమీషనర్ కోనా శశిధర్ మాట్లాడుతూ బిల్లులు చెల్లింపులు నిమిత్తం నిధులు అందుబాటులో ఉన్నాయని, బిల్లులు అప్లోడ్ చేయాల్సి ఉందని అన్నారు. బిల్లులు అప్ లోడ్ చేసిన వెంటనే నిధులు విడుదల చేస్తామని ఆయన చెప్పారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ సిమెంట్ పంపిణీలో జాప్యం జరుగుతోందని,ఈ సమస్య పరిష్కరిస్తే జిల్లాలో పనులు మరింత వేగవంతం అయ్యే అవకాశం ఉందని వివరించారు. జిల్లావ్యాప్తంగా చేపట్టిన భూ సర్వే ప్రక్రియ కూడ త్వరగా జరుగుతుందని నేటికి 138 గ్రామాలు సర్వే పూర్తి అయిందని, మరో 40 గ్రామాలు సర్వే ప్రక్రియ త్వరలో పూర్తికాబోతుందని స్పష్టం చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి బి.లక్ష్మీపతి, జిల్లా పంచాయతీ అధికారి వి.రవికుమార్, పంచాయతీ రాజ్, టెక్కలి ఇ.ఇ జే.హరే రామ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగంలో అత్యాధునికతకు పెద్దపీట

పాయింట్లకు రిజర్వ్ బ్యాంకు పెంచింది. ప్రపంచవ్యాప్తంగా ఇదే ధోరణి కనిపిస్తోంది. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో ద్రవ్యోల్బణం 6శాతానికి పైబడి ఉంటుందని ఆర్బీఐ అంచనావేసింది. దీనివల్ల నగదు నిల్వలు క్రమంగా తగ్గుతాయి. ఈ పరిణామాలన్నీ కూడా దిగువ తరగతి వారిపై తీవ్ర ప్రభావం చూపుతాయి. తయారీ రంగంపైకూడా ప్రతికూల ప్రభావం పడుతుంది. సరుకులు కొనేవారు లేకపోతే, వారు పరిశ్రమలను మూసివేసే పరిస్థితి వస్తుంది. ఈ అంశాలన్నింటినీ దృష్టిలో ఉంచుకోవాలి. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో బ్యాంకులు విశేష కృషిచేయాల్సిన అవసరం ఉంది. ఆర్థిక వ్యవస్థ నిలదొక్కుకునేలా అవసరమైన చర్యలను తీసుకోవాలి. తక్కవ వడ్డీలకు విరివిగా రుణాలు ఇవ్వాలి. ప్రభుత్వం తాను చేయాల్సిందంతా చేస్తోంది. అవినీతి లేకుండా, పక్షపాతం లేకుండా, ప్రత్యక్షంగా నగదు బదిలీచేస్తోంది. వివిధ పథకాలు, కార్యక్రమాల ద్వారా లబ్ధిదారుల ఖాతాలకు నేరుగా నగదును బదిలీ చేస్తోంది. ప్రజల చేతుల్లో డబ్బులు పెట్టి, వారిని సాధికారితవైపు నడిపించడం వల్ల గ్రామీణ ఆర్థిక వ్యవస్థ నిలదొక్కుకుంటోంది.

ఎన్నో అవరోధాలు ఉన్నప్పటికీ 2020-21లో నిర్దేశించుకున్న వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యాన్ని అధిగమించి 133.19శాతం చేరుకోవడం మనసారా అభినందనీయం. కొన్ని రంగాల్లో బ్యాంకుల పనితీరు ప్రశంసనీయం. అగ్రికల్చర్ టర్మ్ లోన్ విషయానికొస్తే వార్షిక రుణ ప్రణాళికలో నిర్దేశించుకున్న దానికన్నా 167.27శాతం సాధించారు. అలాగే ప్రాథమికేతర రంగానికి నిర్దేశించుకున్నదానికంటే రెట్టింపు రుణాలు అంటే 208.48శాతం ఇచ్చారు. అయితే మరికొన్ని రంగాల్లో పనితీరు మెరుగుపడాల్సిన అవసరం ఉంది. ఎగుమతులకోసం నిర్దేశించుకున్న దాంట్లో 31.01 శాతం, విద్యారంగానికి సంబంధించి 50.03శాతం, హౌసింగ్‌కు సంబంధించి 36.11శాతం మాత్రమే రుణాలు ఇచ్చారు. సామాజిక ఆర్థిక ప్రగతిలో విద్య, హౌసింగ్.. ఈరెండుకూడా అత్యంత కీలకమైనవి. ఈ రంగాలకు సంబంధించి బ్యాంకులు మరింత సానుకూల దృక్పథంతో ముందడుగువేసి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అలాగే వ్యవసాయ రంగానికి ఇచ్చే రుణాలను పరిశీలిస్తే ఖరీఫ్‌లో షార్ట్ టర్మ్ క్రాప్ ప్రొడక్షన్ రుణాలు 87.40 శాతం, అదే ఖరీఫ్‌లో అగ్రికల్చర్ టర్మ్ లోన్స్ 59.88శాతం మాత్రమే ఇచ్చారు. కానీ, వార్షిక రుణ ప్రణాళికను పరిశీలిస్తే మాత్రం లక్ష్యానికి మించి ఇచ్చారు. రబీ సీజన్ గణనీయంగా ఉండడం, ఆ సమయంలో పనితీరు బాగుండడం దీనికి కారణంగా కనిపిస్తోంది. కాకపోతే ఖరీఫ్ సీజన్‌లో ఎందుకు రుణ పంపిణీ లక్ష్యాలను చేరుకోలేకపోయామన్న విషయంపై బ్యాంకులు దృష్టిపెట్టాలని కోరుతున్నాను. అలాగే వ్యవసాయ యాంత్రీకరణకు సంబంధించి నిర్దేశించుకున్న లక్ష్యంలో 82.09శాతం, పౌల్ట్రీకి సంబంధించి 60.26శాతం మాత్రమే రుణాలు ఇచ్చారు. ఈ రంగాలకు రుణ పంపిణీలో సమస్యలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని బ్యాంకర్లను కోరుతున్నాను.

అలాగే 2021-22లో నిర్దేశించుకున్న మొత్తంలో కౌలు రైతులకు కేవలం 42.53శాతమే రుణాలు అందాయి. వీరికి రుణాలు అందించడంపై బ్యాంకర్లు మరింత శ్రద్ధపెట్టాలి. రైతులు, కౌలు రైతులు సాగుచేస్తున్న ప్రతి కమతాన్ని కూడా ఇ-క్రాపింగ్ చేస్తున్నాం. సాగుచేస్తున్న కౌలు రైతుల్ని సులభంగా ఈ డేటా ద్వారా గుర్తించవచ్చు. ఈ డేటాను పరిగణలోకి తీసుకుని వారికి విరివిగా రుణాలు ఇచ్చి, బ్యాంకర్లు అండగా నిలవాలి. ఆర్బీకేలు, బ్యాంకింగ్ కరస్పాండెంట్లు ఇద్దరూ కూడా కౌలు రైతులకు ఈ విషయంలో సహాయకారిగా నిలవాలి. చిరువ్యాపారులకు, సంప్రదాయ హస్తకళాకారులకు జగనన్న తోడు అండగా నిలుస్తోంది. వడ్డీలేకుండా రూ.10వేల చొప్పున రుణాలు బ్యాంకుల ద్వారా ఇప్పిస్తోంది. రుణభారాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తోంది. బ్యాంకులు కూడా ఉత్సాహంగా పనిచేస్తూ దాదాపుగా 14.15లక్షల మందికి జగనన్న తోడు కింద రుణాలు ఇచ్చాయి. ఇదే ధోరణిని కొనసాగించాలని కోరుతున్నాను. తదుపరి విడత రుణాలు జులైలో ఇచ్చేందుకు ప్లాన్ చేస్తున్నాం.

2021-22లో ఎంఎస్‌ఎంఈలకు 90.55శాతం రుణాలు ఇచ్చారు. ఈ రంగంలో కూడా లక్ష్యం కంటే తక్కువగా రుణాలు ఇచ్చారు. దీనిపై బ్యాంకులు దృష్టిపెట్టాలని కోరుతున్నాను.

# రెండవ జోన్ లో బహిరంగ వేలం ప్రకటన

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ జోన్-2(మధురవాడ) పరిధిలోని మధురవాడ రోజు వారి మార్కెట్లు, శనివారం వారపు సంత, ముడసర్లోవ నందుగల ఐస్క్రీం తోపుడు బళ్ళు, క్యాంటీన్, ఫలసాయం, మిదిలాపురి ఉడా కాలనీ వద్ద గల ఫలసాయం, పి.వి. నరసింహా రావు కళ్యాణ మండపం, ఆరిలోవలోని ఆఖరి బస్ స్టాప్ కళ్యాణ మండపం, మారికవలస ఆర్.జి.కె. కళ్యాణ మండపంనకు తేది.13-06- 2022 (సోమవారం) ఉదయం 12.00 గంటలకు జోన్-2 కార్యాలయం వద్ద బహిరంగ వేలం నిర్వహించబడుతుందని జోనల్ కమిషనర్ బి. రాము ఒక ప్రకటనలో తెలియజేశారు.

కావున, వేలంపాటలో పాల్గొనదలచిన సంస్థలు గాని, వ్యక్తులు గాని రూ.200/- సేల్ నోటిఫికేషన్ ఫీజు చెల్లించి వేలంపాటలో పాల్గొనవలసినదిగా తెలిపారు. ఇతర వివరాలకు జోన్-2 కార్యాలయం పనివేళలలో పర్యవేక్షకుని సంప్రదించగలరని తెలియజేయడమైనదని జోనల్ కమీషనర్ తెలిపారు.

# మహిళా సంఘాలతో అవగాహన సదస్సు

*జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ బి.శాంతిశ్రీ*

శ్రీకాకుళం :- మహిళా అభివృద్ధితో సమాజం అభివృద్ధి సాధ్యమని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ బి.శాంతిశ్రీ అన్నారు. మహిళా అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అన్ని పథకాలు మహిళలకే అందేలా ప్రణాళికలు రూపొందించింది ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారని, అర్హులను గుర్తించే పథకాలను నేరుగా వారి బ్యాంక్ ఖాతాలకు జమచేయడం జరుగుతుంది అన్నారు.

చేయూలి మహిళా మార్పు మీద శ్రీకాకుళం మండలంలోని గ్రామ సంఘాల సభ్యులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ,ప్రోజెక్ట్ డైరెక్టర్ బి.శాంతిశ్రీ, ఎంపీపీ శ్రీమతి నిర్మలా శ్రీనివాస్, జెడ్.పి.టి.సి, శ్రీమతి రుప్ప దివ్య , చిట్టి బనార్ధన్, లక్ష్మినారాయణ చాపురం సర్పంచ్, వైస్ ఎం.పింపి బి. చంద్రమౌళి పాల్గొన్నారు.

# దాతలు చేతులు మీదుగా నూతన షెడ్ లు ప్రారంభం





సింహాచలం (విజయభాను న్యూస్) : శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయ దక్షిణ రాజగోపుర నుంచి అన్నదాన భవనం వరకు భక్తుల సౌకర్యార్థం సుమారు 90 లక్షల రూపాయలతో రైల్వే న్యూ కాలనీకి చెందిన సత్యనారాయణ దాత సహకారంతో నూతనం గానిర్మించిన షెడ్ లను గురువారం నాడు నిర్మాణ దాతచేతులు మీదుగా ప్రారంభించి భక్తులకు అందబాటులోకి తెచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త అశోక్ గజపతి రాజు ఆలయ ఈ ఓ సూర్య కళ ట్రస్టు బోర్డు సభ్యులు దాత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# తాణాంకు చెందిన కోమలకి టెన్త్ లో 585

## పైల కోమలను అభినందించిన సర్పంచ్ కన్నూరు



పరవాడ (విజయభాను న్యూస్) : పరవాడ మండలము తాణాం గ్రామానికి చెందిన పైల కోమాలకు పదోతరగతిలో 585మార్కెలు సాదించి పస్ట్ ర్యాంక్ పొందింది. ఈమెను తాణాం గ్రామ నూతన సర్పంచ్ కన్నూరు వెంకటరమణ దేవి అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కన్నూరు వెంకట రమణదేవి మాట్లడుతూ పి.కోమల తల్లి దండ్రులు కూలి పనులుకు వెళ్తు జీవనం సాగిస్తూ తనకూతురుని చదివించి కుంటు న్నారు అన్నారు. కోమల మరింత ఉన్నత చదువులు చదీవి ఉన్నతస్థాయికి ఎదుగా లానీ అకాక్షించారు.తన పుట్టిన గ్రామానికి అమె తల్లిదండ్రులుకుమంచి పేరు ప్రఖ్యా తులు తీసుకురావాలానీ అకాక్షించారు. ఈ సందర్భంగా పి.కోమల మాట్లడుతూ ఐఐఐటి చదివీ సివిల్స్ వ్రాసి ర్యాంక్ సాదించడమే తన ధ్యేయమనీ అన్నారు.

# ప్రైవేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలల జిల్లా సర్వసభ్య సమావేశంలో

## ఏకగ్రీవంగా జిల్లా కార్యవర్గం ఎన్నిక



**ఎమ్.వి.వి. సత్యనారాయణ**
**జనరల్ సెక్రటరీ**



**జి.శేషగిరిరావు**
**కోశాధికారి**



డా. ఎస్. శ్రీనివాసరావు, అధ్యక్షులు

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ అన్ ఎయిడెడ్ పాఠ శాలల జిల్లా సర్వసభ్య సమావేశం స్థానిక అక్కయ్యపాలెం లోని పెన్ స్కూల్ లో జరిగింది. ఈ సమావేశంలో విశాఖపట్నం జిల్లా కార్య వర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సంఘం జిల్లా అధ్యక్షునిగా డాక్టర్ ఎస్ శ్రీనివాసరావు (సరస్వతి విద్య విహార్ , ఎన్ ఏ డి జంక్షన్), ప్రధాన కార్యదర్శిగా ఎంవీవీ సత్యనారాయణ (వాగ్దేవి స్కూల్, అక్కయ్యపాలెం) కోశాధికారిగా జి శేషగిరి రావు (సాయి చైతన్య స్కూల్, గాజువాక) ఎన్నికైనారు. సంఘం జిల్లా గౌరవ అధ్య క్షునిగా ఎం వి రావు, ఉపాధ్యక్షునిగా శ్రీమతి ఎం.పద్మావతి, కె.శ్రీనివాస్, కె.సూర్య నారాయణ రెడ్డి, సహాయ కార్యదర్శిగా యూ సురేష్, సహాయ కోశాధికారిగా ఎం సూరి బాబు ఎన్నికైనారు. సంఘం రాష్ట్ర ఉపాధ్య క్షులు లక్ష్మణ రావు పర్యవేక్షకులుగా హాజరై నారు.

సమావేశానికి రాష్ట్ర కోశాధికారి ఎం.వి.రావు అధ్యక్షత వహించారు. జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలల కరెస్పాండెంట్ లు పెద్ద సంఖ్యలో హాజరైనారు.

# అప్పన్న మూడవ విడత చందనం అరగదీత ప్రారంభం



సింహాచలం (విజయభాను న్యూస్) : శ్రీవరహాలక్ష్మీ నృసింహస్వామివారి కి సమర్పించేందుకు గాను మూడవ విడత చందనం అరగదీత కార్యక్రమం గురువారం సాంప్ర దాయబద్ధంగా ప్రారంభం అయ్యింది. ముందు గా స్వామివారిని సుప్రభాతసేవతో మేల్కొలిపి, పవిత్రగంగ ధార జలాలతో అభిషేకించారు .నిత్యారాధనలు నిర్వహించారు. అనంతరం స్థానాచారులు రాజగోపాలాచార్యులు పర్యవేక్షణలో వెండిపళ్లెంలో గంధం చెక్కలను ఉంచి స్వామివారి పాదాలచెంత ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించిన తరువాత ఆలయంలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన ప్రత్యేక రాతిశిలపై గంథం అరగదీత కార్యక్రమాన్ని మంగళవాయిద్యాల నడుమ, వేదమంత్రో చ్ఛరణల నడుమ ప్రదాన అర్చక స్వాములు శాస్త్రోక్తకంగా ప్రారంభించారు. శ్రీచందనాన్ని తీసి సుగంధ పరిమళ ద్రవ్యా లతో మిళితం చేసి ఆలయ బాండాగారంలో భద్రపరుస్తారుజ వచ్చే పౌర్ణమి నాడు స్వామికి సమర్పించ నున్నారు.



# ఏపీ నాగవంశ సంక్షేమ సాధన సమితి అధ్యక్షులు ముని శ్రీరామకృష్ణ జన్మదినోత్సవ వేడుకలు



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ఏపీ నాగవంశ సాంస్కృతిక వేదిక & ఏపీ నాగవంశ సంక్షేమ సాధన సమితి అధ్యక్షులు ముని శ్రీరామకృష్ణ జన్మ దిన వేడుకలు బుధవారం విజననగరం లోని దాసన్న పేటలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురి పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. తన ప్రతీ జన్మదినం రోజున శ్రీరామ కృష్ణ పేద ప్రజలకు సేవా కార్య క్రమాలను చేపట్టడం ద్వారా పలువురికి ఆదర్శంగా నిలి చారని వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో...


అయ్యప్ప సేవా సంఘం ప్రతినిధి చంద్రశేఖర్, వేదిక కార్యదర్శి కంటు బోతు ముత్యాలరావు, కోశాధికారి అవనాపు దేముడు, ముని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అలరించిన మధుర గీతాలు



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : స్వరార్చన సంగీత సంస్థ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం ద్వారకా నగర్ విశాఖ పౌర గ్రంధాలయంలో ప్రఖ్యాత కళాకారులు దెందేటి నరసింహారావు స్మారా కార్థంగా ఓ నాన్నా నీ మనసే వెన్నా పేరిట నిర్వహించిన సినీ సంగీత విభావరి ఆహుతులను ఎంతగానో అలరించాయి. ఇందులో భూపతి రావు, సీవీ రాజేశ్వరి పాడిన నమో భూతనాధ, సత్యానంద్, భాగ్యలక్ష్మి పాడిన హాయిగా మనకింకా స్వేచ్ఛగా, ఎంవీఆర్ నాగేశ్వరావు, కృష్ణ హారికి పాడిన చింపి నవ్వుల నిను చూడగానే, బాబ్జి, భాగ్యలక్ష్మి పాడిన కొంటె పిల్లా కోరుకున్న వంటి గీతాలతో సంగీత ప్రియులను ఆకట్టుకున్నారు, వీరితో పాటు పి. సత్యవతి, పద్మజ, పద్మావతి కృష్ణంరాజు, ఏ. నర్సింగరావు అమ్మాజీరావు పి.రాము, రాజారావు, దేవదాసు పలు గీతావు ఆలపిం చారు. రాధారాణి వ్యాఖ్యానం చేసిన కార్యక్రమంలో ఆత్రేయ స్మారక పీఠం కార్యదర్శి, గంటి మురళి, విశాఖ సంగీత కళాకారుల సంఘం అధ్యక్షులు మహమ్మద్ ఖాన్, ఘంటసాల క్రీడా సాంస్కృతిక సంఘ. వ్యవస్థాపకులు చెన్నా తిరుమలరావు, విశాఖ నాటక పరిషత్ కోశాధికారి వర్రె నాంచా రయ్య, స్వరార్చన అధ్యక్షురాలు డి. వెంకట లక్ష్మీ లు హాజరై జ్యోతిని వెలిగించి ప్రారంభించారు.

# వైభవంగా శ్రీ శ్రీ శ్రీ దుర్గాలమ్మ పండుగ మహెూత్సవాలు



గాజువాక (విజయభాను న్యూస్ ): జీవీఎంసీ 87వ వార్డు కణితి గ్రామదేవత శ్రీ శ్రీ శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి పండుగ మహెూత్సవాలు గురువారం కణితి గ్రామ దేవతల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలలో ముఖ్య అతిధులుగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పాల్గొని అమ్మవారికి మొదటి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ కరోనా వలన గత రెండేళ్ళు అమ్మవారి పండుగను నిర్వహించలేకపోయామని ఈ నేపథ్యంలో ఈ ఏడాది జరుగుతున్న పండుగకు గ్రామ ప్రజలు, వారి బంధువులు రాష్ట్ర నలుమూలల నుండి హాజరై అమ్మవారిని దర్శించుకుని మ్రొక్కులు తీర్చుకున్నారని ఆయన తెలిపారు. కరోనా వంటి మహమ్మారి నుండి గ్రామ ప్రజలను తన కంటికి రెప్పలా కాపాడిన కొండదేవతమ్మ అమ్మవారిని దర్శించుకోవడం తమ అదృష్టమన్నారు. ఇంకా ఈ పూజలలో...

మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసు గాజువాక వైఎస్సార్ సీపీ ఇన్ చేజ్జ్ తిప్పల దేవన్ రెడ్డి, ఎం వి వి బిల్డరు హెడ్డ సురేష్ తదితరులు ముఖ్య అతిధులుగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కణితి గ్రామ దేవత ల కమిటీ సభ్యులు సాగి విజయరామరాజు ,ప్రగడ వేణు బాబు, సూరిశెట్టి పెంటారావు ,ప్రగడ శ్రీనువాసు ,చిత్రాడ సన్యాసిరావు , ముడ్డపు దామోదర్, దుగ్గాపు దనప్పలు, బొడ్డ గోవిందా గొనపా సన్యాసి నాయుడు, సిరము పాపారావు, వడ్లపూడి ఈశ్వరరావు కోనేటి పారి పిల్లి, సబ్బవరపు ఈశ్వరరావు, దాసరి అప్పారావు ,ఆథకంశెట్టి రవి, వి సన్యాసిరావు, వి వెంకట్రావు ,మోదీ నాయుడు , బోడ్డ సన్యాసి రావు, అప్పలరాజు ,ప్రసద్ పూడి ఆనంద్, గోవిందా, శంకర్ రావు తదితరలు పాల్గొన్నారు.

**IN THE HONOURABLE COURT OF THE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM**
**O.S.NO.536/2019**

Between:
**Padala Kaniki Reddy** ...**Plaintiff**
And:
**Vaddadi Subrahmanyam and others** ...**Defendants**

**NOTICE**

To
**Godugula Kanakaraju,**
**S/o Venkatarao,**
**D.No.27-20-2/2, 19th ward,**
**Back road of Satyanarayana Theatre,**
**Visakhapatnam.** ... **2nd Defendant**

Please take notice that the above named Plaintiff has instituted the above suit against the Defendants for recovery of an amount of **Rs.2,27,900/-** with subsequent interest and costs and other reliefs. You are hereby summoned to appear in the above court in person or through a pleader duly instructed, and the matter stands posted to **Dt.20-06-2022 at 10.30A.M.** for your appearance, in default of your appearance on that day the suit will be heard and determined in your absence basing on the material available in the court.

**A.V.V.E.RADHA KRISHNA**
**& S.SASIKALA**
**Advocates,**
**Visakhapatnam-16.**
**CELL No.9866241669**

**IN THE HONOURABLE COURT OF THE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM**
**I.A.NO.200/2019 IN O.S.NO.536/2019**

Between:
**Padala Kaniki Reddy** ...**Petitioner/Plaintiff**
And:
**Vaddadi Subrahmanyam and others**
...**Respondents/Defendants**

**NOTICE**

To
**Godugula Kanakaraju,**
**S/o Venkatarao,**
**D.No.27-20-2/2, 19th ward,**
**Back road of Satyanarayana Theatre,**
**Visakhapatnam.** ... **2nd Respondent / 2nd Defendant**

Please take notice that the above named Petitioner/Plaintiff has filed the above I.A.NO.200/2019 against the Respondents /Defendants to bring on record the respondents 3 to 6 as legal representatives of the deceased 1 st Respondent/ 1 st Defendant.You are hereby summoned to appear in the above court in person or through a pleader duly instructed, and the matter stands posted to **Dt.20-06-2022 at 10.30A.M.** for your appearance, in default of your appearance on that day the above matter will be heard and determined in your absence basing on the material available in the court.

**A.V.V.E.RADHA KRISHNA**
**& S.SASIKALA**
**Advocates,**
**Visakhapatnam-16.**
**CELL No.9866241669**

**IN THE HON'BLE COURT OF THE II ADDL. SENIOR CIVIL JUDGE AT : VISAKHAPATNAM**
**I.P. 36/2021**

Between :
Erothi Nirmal & Another …Petitioners
And
Sri S.Siva & 22 others …Respondents

**NOTICE**


To,
**R-3 :K. Krishna,** aged 40 years, SL 1 GF Block No.1, JNURM Colony, Gnanapuram, Visakhapatnam.
**R-5 : S.Martha,** W/o. Devanand, aged 55 years, C/o. S. Vimala, D.No.34-4-59, Vadichrla Veedhi, Gnanapuram, Visakhapatnam.
**R-6 : Sudha,** W/o. Ganesh Raju, aged 50 years, D.No.38-35-12/23, Rana Pratap Nagar, Marripalem, Visakhapatnam.
**R-14 : Vadamadula Kusuma,** W/o. Satish, aged 55 years D.No.34-4-16/1, Rasaveedhi, Gnanapuram, Visakhapatnam.
**R-18 : T. Prameela,** aged 45 years, D.No.34-9-36, Rasaveedhi, Gnanapuram, Visakhapatnam.
**R-19 : Nandigama Lakshmi,** W/o. Late Chayapathi Rao, aged 65 years,D.No.34-4-7/1, Vadicherla Veedhi, Gnanapuram, Visakhapatnam.

Notice is hereby given that the above named petitioners filed the above I.P. against the respondents, before the Hon'ble Court named above to declare them as an insolvent persons. The said petition stands posted to **14-06-2022** before the above said Court for substitute service of notice to you by way of publication.Therefore, you are hereby directed to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **14-06-2022 at 10:30 A.M i**n the above Court, failing which the matter will be heard and determined in your absence.

**S.K.S.K.SARMA**
Advocate
Visakhapatnam.
**Cell: 9849230073.**

# జగన్నాథ విగ్రహప్రతిష్ఠ

## సుభద్రాదేవి, విమల కమల సమేత పాల్గొన్న కార్పొరేటర్ కందుల నాగరాజు



విశాఖపట్నం : జీవీఎంసీ పరిధిలో గల 32 వ వార్డ్ లోని అల్లిపురం లో సుభద్రాదేవి, విమల కమల సమేత జగన్నాథ బలభద్ర విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం ఉత్కళ యువ సేవా సమాజ్ వారు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 32 వార్డ్ కార్పొరేటర్ కందుల నాగరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## ప్రాంతీయ భాషలకు అన్యాయం

అఖిల భారత స్థాయి అధికారులుగా ప్రజాసేవ చేయడానికి మార్గం సివిల్ సర్వీస్ పరీక్షలు. వాటిలో విజయం సాధించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఎంతోమంది అభ్యర్థులు కలలు కంటుంటారు. అందుకోసం అహో రాత్రాలు శ్రమిస్తారు. జూన్ అయిదున యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) సివిల్ సర్వీస్ ప్రాథమిక పరీక్ష (ప్రిలిమ్స్)ను నిర్వహించనుంది. మొదటి నుంచీ ప్రాథమిక పరీక్షను కేవలం ఆంగ్లం, హిందీ భాషల్లోనే జరుపు తుండటంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దక్షిణాదితో పాటు పలు ఉత్తరాది, ఈశాన్య రాష్ట్రాల అభ్యర్థులు సివిల్స్ ప్రిలిమ్స్‌ను ప్రాంతీయ భాషల్లో నిర్వహించాలని కోరుతున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఫలితంగా ప్రాంతీయ భాషల్లో చదువుకొని హిందీ, ఆంగ్లంపై సరైన పట్టులేని అభ్యర్థులు నష్టపోతున్నారు. భారత రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యూల్లో 22 భాషలను అధికారికంగా గుర్తిం చారు. అఖిల భారత స్థాయి అధికారుల ఎంపికలో తొలి మెట్టు అయిన సివిల్స్ ప్రిలిమ్స్‌ను కేవలం ఆంగ్లం, హిందీ లలోనే నిర్వహించడం ప్రాంతీయ భాషలపట్ల దుర్విచక్షణే! ఉద్యోగ, ఉపాధి విషయాల్లో ఎలాంటి దుర్విచక్షణా ఉండకూడదని రాజ్యాంగంలోని 16వ అధికరణ చెబుతోంది. సివిల్స్ ప్రిలిమ్స్ విషయంలో యూపీఎస్సీ, కేంద్రం తీరు- ఆ స్ఫూర్తికి విరుద్ధంగా ఉంది. వేల సంవత్సరాల చరిత్ర కలిగి, ప్రాచీన హోదా పొందిన తెలుగు, కన్నడం, తమిళం, మలయాళం, ఒడియా వంటి భాషల్లోనూ సివిల్స్ ప్రాథమిక పరీక్షను నిర్వహించకపోవడం సరైనదికాదు. పేద పిల్లలు ఎక్కువగా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లోనే చదువుతారు. ఇటీవలి కాలంలో సర్కారు బడుల్లోనూ ఆంగ్లంలో విద్యాబోధన ప్రారంభమైంది. నిన్నమొన్నటిదాకా దాదాపు అన్ని పాఠశాలల్లో ప్రాంతీయ భాషల్లోనే బోధన సాగింది. గ్రామీణ ప్రాంతాల్లో ఆంగ్లంపై సరైన పట్టు ఉన్నవారు చాలా తక్కువగానే కనిపిస్తారు. ఈ నేపథ్యంలో సివిల్స్ ప్రాథమిక పరీక్షను కేవలం ఆంగ్లం, హిందీలలోనే నిర్వహించడం- అలాంటి వారి పట్ల అన్యాయమే.

సివిల్స్ ప్రధాన పరీక్ష (మెయిన్స్) రాయడానికి రాజ్యాంగం గుర్తించిన భాషల్లో ఏదో ఒకటి ఎంచుకోవడానికి అవకాశం ఉంది. అలాంటప్పుడు ప్రాథమిక పరీక్షను ప్రాంతీయ భాషల్లో ఎందుకు నిర్వహించకూడదన్న సందేహం తలెత్తుతుంది. మరోవైపు మెయిన్స్ పరీక్షలను ప్రాంతీయ భాషల్లో రాసే అవకాశం ఉన్నా, సరైన పాఠ్య సామగ్రి అందుబాటులో లేదు. అందువల్ల అతి తక్కువ మంది మాత్రమే ప్రాంతీయ భాషల్లో మెయిన్స్‌కు హాజరవుతున్నారు. యూపీఎస్సీ లెక్కల ప్రకారం 2020లో తెలుగులో మెయిన్స్ వ్యాసం, జనరల్ స్టడీస్ పరీక్ష లను రాసినవారు నలుగురు మాత్రమే. తమిళం అభ్యర్థులు 25 మంది కనిపిస్తారు. గుజరాతీ, మరాఠీలో 40 మందికి పైగా ప్రాంతీయ భాషను ఎంచుకున్నారు.

ప్రిలిమ్స్ ప్రాథమిక పరీక్షను ప్రాంతీయ భాషల్లో నిర్వహించేలా చూడాలని అభ్యర్థులు యూపీఎస్సీ, కేంద్ర ప్రభుత్వాలను కోరుతున్నా సరైన స్పందన ఉండటంలేదు. ఈ విషయంలో తమిళనాడు ప్రజాప్రతినిధుల చొరవ మెచ్చు కోదగినది. సివిల్స్ అభ్యర్థుల కోసం పలుమార్లు అసెంబ్లీ, పార్లమెంటులో వారు గళం వినిపించారు. తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర ప్రాంతాల్లోని ప్రభుత్వాలు, ప్రజా ప్రతినిధులు సైతం ఈ విషయంలో స్పందించాలి. ప్రసార మాధ్యమాల్లోనూ దానిపై విస్తృతంగా చర్చ జరగాల్సిన అవసరం ఉంది. ఆయా రాష్ట్రాల నుంచి అఖిల భారత స్థాయి అధికారులుగా అనేక మంది ప్రతిభావంతులు ఎదగడానికి ఆస్కారం ఉంది. అలాంటి వారికి సివిల్స్ పరీక్షలకు అవసరమైన నైపుణ్యాలను అందించడానికి ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలి. వారికోసం అవసరమైన శిక్షణా సంస్థలను గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేయడంపై దృష్టి సారించాలి.

ప్రాంతీయ భాషల్లో నాణ్యమైన పాఠ్య సామగ్రిని అందు బాటులోకి తేవడమూ అత్యంత కీలకం. కేవలం యూపీఎస్సీనే కాకుండా స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (ఎస్ఎస్‌సీ) తదితర పరీక్షలనూ ప్రాంతీయ భాషల్లో నిర్వహించాలి. ఉపాధి, ఉద్యోగం పొందడంలో ప్రాంతీయ భాష ఎన్నటికీ అవరోధం కాకూడదని రాజ్యాంగం చెబుతోంది.

# ఘనంగా శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం

**- స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన డాక్టర్ పైడి కళా వెంకట రమణమూర్తి దంపతులు**



గోపాలపట్నం (విజయభాను న్యూస్) : గ్రేటర్ విశాఖ 89 వ వార్డు కొత్తపాలెం లో కొలువైన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దివ్య క్షేత్రం వారి తృతీయ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం స్వామివారి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. స్వామివారి కల్యాణం వీక్షించుటకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆగమశాస్త్రం ప్రకారం స్వామివారికి కల్యాణాన్ని నిర్వహించారు. ఈ కల్యాణంలో ఆలయ వ్యవస్థాపకులు పొన్నాడ ఆది వెంకటరమణ సుమతి దంపతులు,ముఖ్యఅతిథిగా కళా హాస్పిటల్ అధినేత డాక్టర్ పైడి కళా వెంకటరమణ మూర్తి దంపతులు స్వామివారి కళ్యాణం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ పెద్దలు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.



# జగన్‌కు అంత నమ్మకముంటే ఇప్పుడే ఎన్నికలకు వెళ్లాలి

నిర్వహించిన మీడియా సమావేశంలో అచ్చెన్న మాట్లాడారు. వైకాపాకు 175 స్థానాలు వస్తే తెదేపా కార్యాలయానికి తాళాలు వేస్తామని అచ్చెన్నాయుడు సవాల్ విసిరారు. ఏం చేశారని 175 స్థానాల్లో వైకాపాను ప్రజలు గెలిపిస్తారని ప్రశ్నించారు. ప్రజలు మళ్లీ జగన్‌కే ఓట్లేసేంత అమాయకులు కాదన్నారు. నారా లోకేశ్ జూమ్ సమావేశంలో వైకాపా వాళ్లు దొంగల్లా చొరబడ్డారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులను భయపెట్టి జూమ్ మీటింగ్‌లోకి వచ్చారని అచ్చెన్న ఆరోపించారు. జూమ్ కాన్ఫరెన్స్‌లోకి వచ్చిన వారిపై పోలీసులు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## రోడ్డుపై వ్యాపరం చేస్తున్న వ్యాపారులను

# రైతు బజారులోని షాపులకు పంపండి

ఆక్రమించి వ్యాపారాలు చేస్తున్నారని, వెంటనే వారికి కేటాయించిన స్టాల్స్ కు పంపించాలని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్డుపై కాయగూరల వ్యర్థాలు విచ్చలవిడిగా కనిపిస్తున్నాయని వాటిని శుభ్రపరచాలని తెలిపారు. రైతులు, వినియోగదారులు ప్లాస్టిక్ కవర్లు వాడరాదని, ప్లాస్టిక్ వలన జరిగే అనర్థాలను వారికి అవగాహన కల్పించాలని తెలిపారు. ప్లాస్టిక్ కవర్లు వాడకుండా నిత్యం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. ప్లాస్టిక్ అమ్మిన, వినియోగించిన 500 రూపా యల వరకు జరిమానా విధించాలని అధికారు లను ఆదేశించారు. బజార్లలోను, స్టాల్స్ లోను, ఆటోల పైన ప్లాస్టిక్ నిషేధం స్టిక్కర్లు అతికించక పోవడంపై అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. కాయగూరల మార్కెట్, ఫ్రూట్ మార్కెట్ లలో వ్యర్థాలు ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని తెలిపారు. ఈ పర్యటనలో నాలుగవ జోనల్ కమిషనర్ బి.వి. రమణ, ఎ.ఎం.ఓ.హెచ్.డాక్టర్ కిషోర్, ఏసిపి వెంకటేశ్వర రావు, కార్యనిర్వాహక ఇంజనీర్ రత్నాల రాజు, డిప్యుటీ కార్యనిర్వాహక ఇంజనీర్, శానిటరీ సూపర్వైజర్, శానిటరీ ఇన్స్పెక్టర్, సచివాలయ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# కవి సమయం

## కోరికలు

ఆలోచనల నుండి కోరికలు ఉద్భవం
ప్రగతి సాధన పతనం అనుభవం
ఆలోచనల వలనే సాధ్యం
కోరికల వలన కర్మాచరణ
వివిధ పరిణామాల సంభవం
కోరికలకు అంతం ఎక్కడ?
సముద్రంలో అలల వలే
కోరికల నిరంతర ప్రవాహం
మానసిక చింతన, ఆందోళన
అలుపెరుగని జీవిత పోరాటం
కోరికలను జయించుట కంటే
నియంత్రణే ఉత్తమం
నిత్యజీవిత పోషణార్థం
అవసరమైన వాటికోసం ప్రయత్నం
మనస్సు పగ్గాలతో కోరికల
గుర్రాలకు కళ్లెం వేస్తూ
సంతృప్తితో నిండైన జీవితం
అత్యుత్తమం, సదా ఆచరణీయం

...కవితా రచన
సి.ప్రతాప్


# పంచాంగం

| మాసం : జ్యేష్ఠ; తిథి :ఏకాదశి రా.1.25 చిత్ర; రా.11.58 ఉ.వ.8.10ల 9.45 తె.వ.5.24ల | శుక్రవారం 10-06-2022 |
|---|---|

a **మేషం** : సమయానికి నిద్ర, భోజనం ఉండదు. ఉద్యో గులకు పై అధికారుల ఒత్తిడి కలుగుతుంది. అవసరాలకు అనుకున్న సమయానికి ధనం చేతికి అందుతుంది. రాజకీయ నాయకులకు అనుకూలం. నూతన వ్యాపారములు చేయువారికి అనుకూలించును. ఆరోగ్యం బాగుంటుంది. పాత సన్నిహితులను కలుసుకుంటారు. b **వృషభం** : దూర ప్రయాణములు చేస్తారు. దర్ఘీరోగులు మాత్రం జాగ్రత్త అవసరం. పెద్దల సహకారం కలుగును. శరీర ఒత్తిడి అలసట ఎక్కువగా ఉంటుంది. నిరుద్యోగులకు ఉపశమనం కలుగుతుంది. పెద్దల సహకారం కలుగును. c **మిథునం** : దూరపు బంధువులతో ఇష్టాగోష్ఠి చేస్తారు. నూతన సినీ రంగంలో ప్రవేశించు వారికి గుర్తింపు కలుగుతుంది. విందు, వినోద కార్యక్రమాల్లో పాల్గొం టారు. ఆరోగ్యం బాగుండును. d **కర్కాటకం** : వృత్తి వ్యాపారాలు చేయువారు ముఖ్యమైన నిర్ణ యాలు తీసుకుంటారు. ఆధ్యాత్మిక, దైవ, సేవా కార్యక్రమాలపట్ల ఆసక్తి పెరుగుతుంది. మీ బాధ్యతలు ఇతరులకు అప్పగించవద్దు. ఎంత సంపాధించినా ధనం నిలబెట్ట లేకపోతారు. మీ ప్రత్యర్థుల విషయంలో అప్రమత్తంగా మెలగండి. సహోద్యోగులు మనసు తెలిసి వ్యవహరిస్తారు. e **సింహం** : ఆర్థిక విషయాలలో ప్రోత్సాహకరంగా వుంటుంది. కష్టమైన పనులన్నింటిని దిగ్విజయంగా పూర్తిచేస్తారు. ఉద్యోగస్తులు ఒత్తిళ్ళు, ప్రలోభాలకు దూరంగా ఉండటం మంచిది. కుటుంబీకులు మీ అభిప్రాయా లతో ఏకీభవిస్తారు. కొబ్బరి, పండ్ల, పూల, కూరగాయలు, చిరు వ్యాపా రులకు పురోభివృద్ధి. f **కన్య** : బంధుమిత్రులను కలుసుకుంటారు. కొత్త పరిచయాలు ఏర్పడతాయి. మీ మనస్సుకు ఆనందం కల్గించే పరిణామాలు చోటు చేసుకుంటాయి. ఆర్థికంగా లాభం. ప్రియతముల వైఖరిలో మార్పు, ఆనందం కలుగుతుంది. g **తుల** : బంధువుల ఆకస్మిక రాక మీకు ఎంతో ఆశ్చర్యానికి గురి చేస్తుంది. ఏదన్న అమ్మకానికి చేయు ప్రయత్నాలలో సఫలీకృతులు కాగలరు. నిరుద్యో గులకు సదవకాశాలు లభిం చినప్పటికిని వాటిని సద్వినియోగం చేసుకొలేకపోతారు. ఓర్పు పట్టుదలతో శ్రమించి అనుకున్నది సాధిస్తారు. పాదుపు ఆవశ్యకతను గుర్తిస్తారు. h **వృశ్చికం** : రిటైల్, రియల్ ఎస్టేట్ రంగాల వారు కీలక నిర్ణయాలు తీసుకుంటారు. కుటుంబ సభ్యులతో ఉల్లాసంగా గడుపుతారు. మీరు మార్పు కోసం ఆరాటపడతారు. కొత్త ఆలోచనలు మీ మదిలో మెదులుతుంటాయి. i **ధనుస్సు** : బ్యాంకు వ్యవహారాలలో అపరిచిత వ్యక్తులపట్ల అవసరం. పెద్దల ఆరోగ్యము గురించి ఆందోళన చెందుతారు. గృహమునకు కావలసిన వస్తువులను కొనుగోలు చేస్తారు. ప్రైవేటు సంస్థలలోని వారికి పనిభారం అధికమవుతుంది. j **మకరం** : వృత్తి వ్యాపారాలకు సంబంధించి ముఖ్య మైన నిర్ణయాలు తీసు కుంటారు. ప్రముఖ వ్యక్తులను కలుసుకుంటారు. మీ ప్రతి భకు గుర్తింపు లభిస్తుంది. కోర్టు వ్యవహారాల్లో ప్లీడర్ల ధోరణి ఆందోళన కలిగి స్తుంది. మిత్రులను కలుసుకుంటారు. సోదరీ, సోదరులతో ఏకీభవించలేరు. ఉద్యో గస్తులు అధికారులతో సంభాషించునప్పుడు మెళుకువ అవసరం. k **కుంభం** : బ్యాంకుల ఆర్థిక సంస్థలతో వాయిదా పడతాయి. స్త్రీలు టి.వి.ఛానెళ్ళ కార్యక్రమాల్లో రాణిస్తారు. విద్యార్థుల్లో మనోధైర్యం, ఏకాగ్రత నెలకొంటాయి. దూర ప్రయాణాలు, పుణ్యక్షేత్రాల సందర్శ నలకు పథకాలు రూపొందిస్తారు. మీ అలవాట్లు, బలహీనతలు గోప్యంగా ఉంచటం క్షేమదాయకం. ఖర్చులు పెరిగే ఆస్కారం ఉంది. L **మీనం** : వృత్తి పరమైన సమా వేశాలకు అను కూలం. లక్ష్యసాధనకు మీరు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. న్యాయ, బోధన కళారంగాలవారికి శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. దీక్షా, పట్టుదలతో అనుకున్న లక్ష్యం సాధిస్తారు. వ్యాపారాల్లో భాగస్వామి సహాయ సహకారం లభిస్తుంది. మీ కళత్ర మొండివైఖరి మీకు చికాకు కలిగిస్తుంది. రుణయత్నాల్లో స్వల్ప ఆటంకాలు ఎదుర్కుంటారు.

# సౌరాష్ట్రే సోమనాథంచ..





పరమశివుని ద్వాదశ జ్యోతిర్లింగాలలో ప్రథమస్థానంలో వున్న సోమనాథక్షేత్రం గుజరాత్‌లో వుంది. లయకారకుడు జ్యోతిర్లింగ ఆకారంలో భక్తులకు యుగయుగాల నుంచి దర్శనమిస్తూ అభయమిస్తున్నారు. అనేక దండయాత్రలకు గురైనప్పటికీ తిరిగి పునర్ నిర్మితమైన క్షేత్రమది. సిరిసంపదలతో వున్న ఈ క్షేత్రంపైకి అనేక మంది విదేశీపాలకులు దండయాత్రలు చేశారు. చంద్రునికి శాపవిముక్తి జరిగిన క్షేత్రం కాబట్టే సోమనాథక్షేత్రంగా పేరొం దింది. దక్షప్రజాపతి తన 27 కుమార్తెలను చంద్రు నికిచ్చి వివాహం చేశాడు. అయితే చంద్రుడు రోహిణితో మాత్రమే సఖ్యంగా వున్నాడని మిగిలిన భార్యలు తమ తండ్రైన దక్షప్రజాపతికి ఫిర్యాదు చేశారు. దీంతో ఆగ్రహం చెందిన ఆయన చంద్రుడు క్షయవ్యాధితో బాధపడాలని శాప మిచ్చాడు. దీంతో భూలోకంపై వచ్చిన చంద్రుడు ప్రస్తుత క్షేత్రమున్న ప్రాంతంలో శివ విగ్రహాన్ని ప్రతిష్టించి తపస్సు చేశాడు. తపస్సుకు మెచ్చిన పరమేశ్వరుడు ప్రత్యక్షమై శాపం నుంచి విముక్తి కలిగించాడు. 27 సతీమణులను సరిసమానంగా చూసుకోవాలని చంద్రునికి హితవు పలికాడు. చంద్రునికి శాపవిముక్తి జరిగిన ప్రదేశం కాబట్టి సోమనాథక్షేత్రంగా పేరొచ్చింది.

చంద్రుడికి ఈ క్షేత్రంలో శాపవిముక్తి కలిగింది. దీంతో ఆయన పరమానందభరితుడై బంగా రంతో ఆలయం నిర్మించినట్టు తెలుస్తోంది. అనంతరం రావణా సురుడు వెండితో ఆలయాన్ని నిర్మించగా, ద్వాపరయుగంలో శ్రీకృష్ణుడు చందనపు చెక్కలతో నూతన ఆలయాన్ని నిర్మించి నట్టు పురాణాలు పేర్కొం టున్నాయి. శివపురాణం, నంది పురాణంలో పరమేశ్వ రుడు ఇలా పేర్కొంటాడు. 'అన్ని చోట్ల నేనుంటాను. పన్నెండు ప్రదే శాల్లో మాత్రం మరింత ప్రభావ వంతంగా వుంటాను' ఈ పన్నెండు ప్రదేశాలనే ద్వాదశ జ్యోతిర్లింగాలు అని పిలుస్తారు. సాక్షాత్తు ఆ లయకారకుడు ప్రత్యక్షంగా ఈ క్షేత్రాల్లో కొలువ్కెవున్నాడు. అందుకనే ఈ క్షేత్రాలు పరమపవిత్రమైనవి. ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రాల్లో గుజరాత్‌లోని సోమనాథ ఆలయం మొదటిది. అందుకనే ఇది మహిమాన్విత క్షేత్రమైంది. సోమనాథ క్షేత్రంలో భారీ సంపద వుండటంతో అనేకసార్లు దండ యాత్రలకు గురైంది. క్రీ.శ. 1024లో గజనీ పాలకుడ్కైన మహమ్మద్ చేసిన దండయాత్రలో ఆలయం తీవ్ర నష్టానికి గురైంది. ఆ సమయం లోనే ఆలయం నుంచి ఎక్కువ సంపదను గజనీకి తరలించినట్టు చారిత్రక గ్రంథాలు వెల్లడిస్తున్నాయి. అనంతరం స్థానిక పాలకులు తిరిగి నిర్మించారు. ఢిల్లీ పాలకుడ్కైన అల్లావుద్దీన్ ఖిల్జీ, మొగల్ చక్రవర్తి ఔరంగజేబ్ పాలనలోనూ ఆలయంపై దాడులు జరిగాయి. జునాగఢ్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైన తరువాత ఉక్కుమనిషి, భారతదేశ ప్రథమ హోంమంత్రి వల్లభాయ్‌పటేల్ ఆలయాన్ని సందర్శించి పునర్ నిర్మాణానికి ఆదేశాలిచ్చారు. 1951లో నూతన ఆలయ నిర్మాణం పూర్తయింది. భారత దేశ రాష్ట్రపతి బాబురాజేంద్రప్రసాద్ ఆలయాన్ని ప్రారం భించారు.

ఆలయాన్ని తిరిగి నిర్మించేందుకు నిధుల సేకరణ చేయకుండా కేవలం భక్తులు ఇచ్చిన విరాళాలతో నిర్మించడం విశేషం.

యుగయుగాలుగా భక్తుల కోసం కొలువ్కెవున్న సోమ నాథమూర్తి తన దివ్యశక్తితో అందరిని ఆశీర్వదిస్తుంటారు.

**సౌరాష్ట్రే సోమనాథంచ...**

ద్వాదశ జ్యోతిర్లింగ దర్శనాల్లో మొదటి లింగం సోమనాథ్‌లో వుంది. ఈ పట్టణాన్ని ప్రభాస్ పటాన్ అనికూడా పిలుస్తారు.

# 16న పరవాడ దుర్గమాంబ పండుగ



పరవాడ (విజయభాను న్యూస్) : పరవాడ గ్రామ ప్రజల ఆరాధ్య దేవత దుర్గ మాంబ అమ్మవారి పండుగ మహోత్సవము ఈ ఏడాది 16/06/2022 గురువారం ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త పైల పోతి నాయుడు తెలిపారు. ఈ ఉత్సవాల్లో భాగంగా బుధ వారం రాత్రి అమ్మవారి పుట్టక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర సిఇసి సభ్యులు పైల శ్రీనువాసరావు పాల్గొని కుటుంబ సభ్యులందరూ కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమంలో , ఉప సర్పంచ్ బండారు రామారావు, పెందుర్తి నియోజకవర్గ అగ్రిగోల్డ బాధితుల బాసట కమిటీ కన్వీనర్ పైల హరీష్ , పైల సూర్యనారాయణ మూర్తి ,పైల నర్సింగరావు లాలం సన్యాసినాయుడు, పైల పైడిం నాయుడు, పైల ప్రసాద్ ,యూత్ సభ్యులు ,అధిక సంఖ్యలో మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## అనారోగ్యానికి గురైన ఉత్తరాంధ్ర బీసీ నాయకులు జగదీశ్వరరావును పరామర్శించిన

### బీసీ కులాల సేవా సంఘ రాష్ట్ర అధ్యక్షులు కొణతాల శ్రీనివాస్, సంఘ సభ్యులు



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ఆంధ్రప్రదేశ్ వెనుక బడిన కులాల సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొణతాల శ్రీనివాస్ మరియు సంఘ సభ్యులు కలిసి సుమారు 45 సంవత్సరాలు అలు పెరగ కుండా బీసీల అభివృద్ధి కొరకు, బీసీ సంఘాల అభివృద్ధి కొరకు కృషి చేస్తూ ప్రస్తుతం ఆంధ్ర ప్రదేశ్ వెనుకబడిన కులాల సంక్షేమ సేవా సంఘం ఉత్త రాంధ్ర బీసీ నాయకులుగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఎం.జగదీశ్వరరావు ఇటీవల అనారోగ్యానికి గురికావడం జరిగింది.

అందుకు గాను సంఘం సభ్యులు కలిసి ఆయన స్వగ్రామం వెళ్లి ఆయనను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్య క్షురాలు ఆలేటి హేమలత, సంఘం అదనపు ప్రధాన కార్య దర్శి కోట రమేష్, సంఘం సలహాదారు సి.హెచ్.వెంకటేశ్వర రావు, కె.కాత్యాయిని తదితరులు పాల్గొన్నారు.

# అప్పన్న ను దర్శించుకున్న పలువురు ప్రముఖులు





సింహాచలం(విజయభాను న్యూస్) : శ్రీ వరాహ లక్ష్మీ నర సింహ స్వామి వారిని శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి మరియు ఆలయ అనువంశిక ధర్మకర్త అశోక్ గజపతి రాజు గురువారం నాడు దర్శించుకున్నారు.

ఆలయానికి చేరుకున్న వీరికి ఆలయ ఈఓ మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమ పూర్ణకుంభ స్వాగతం పలుకగా అంతరాలయంలో వీరి పేర్ల పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అనంతరం కప్పస్తంభ ఆలింగనం లక్ష్మీ అమ్మవారి ఆలయంలో పూజలు జరిపారు బేడా మండపంలో వీరికి ఆలయ వైదికులు వేద ఆశీర్వచనం పలుకగా ఈ ఓ సూర్య కళ స్వామి చిత్ర పటం తీర్థ ప్రసాదాలు అందజేశారు.



# అలరించిన ఎన్టీఆర్, ఎస్పీ బాలు చిత్ర గీతాలు



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : నటరత్న డా. ఎన్టీఆర్ కు ఎస్పీ బాలు పాడిన చిత్ర గీతాలతో ప్రేక్షకుల్ని అలరించారు. పల్లా వెంకటేష్ మాస్టర్ సమర్పణలో ఎస్కె మెలోడీ హిట్స్ ఆధ్వర్యంలో గురు వారం సాయంత్రం ద్వారకా నగర్ విశాఖ పౌర గ్రంథాలయంలో నిర్వహించిన సినీ సంగీత విభావరిలో వెంకటేష్ మాస్టారు, పద్మావతి పాడిన కొండా మీదా చందమామ, శ్యామ్ సుందర్, రత్న కుమారి పాడిన తెల్ల తెల్ల చీరల్లోనా, జగదీశ్ కుమార్, అన్నపూర్ణ పాడిన ఓలమ్మి తిక్క రేగిందా, బొమ్మిడి సత్యనారాయణ, జాస్మిన్ పాడిన నూటికో కోటికో ఒక్కరూ, ఎన్.వెంక టేశ్వరరావు, గౌరీ పాడిన ఆకుచాటు పిందె తడిసె, రామ్మోహన్, సూర్యకుమారి పాడిన చిరునవ్వుల తొలకరిలో, శ్రీమాన్ పాడిన ఎదురీతకు అంతం లేదా వంటి ప్రజాధారణ పొందిన ఎన్టీఆర్, ఎస్పీ బాలు కాంబినేషన్ లోని గీతాలు ఆలపించి జనాల్ని ఉర్రూతలూరించారు. వీరితో పాటు వి. రాంబాబు, ఐ. శ్రీదేవి, వివిఎన్ మూర్తి, లోకేష్, పార్థ సారధి గవరయ్య దేవదాసు డీవీ లక్ష్మీ కరుణ తదితరులు పలు గీతాలు ఆలపించారు. కీ బోర్డుపై సోమేశ్, తబలా పై ఏవీ చలం, పాడ్స్ పై శ్రీనివాస్ పాటకు తగ్గ సంగీతం అందించారు. తొలుత కళా రంగ ప్రతినిధులు వి ఎం గోపాలరావు, చెన్నా తిరుమలరావు, ఎస్. జగదాంబ, పిఎ భాస్కరరావులు హాజరై ఎన్టీఆర్, ఎస్పీ బాలు, జెవీ రాఘవులు చిత్ర పటాలకు పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు.

-జెఎస్ఆర్. ప్రసాద్.మీడియా ఇంచార్జి.

# వివేకానంద సంస్థ... ఉచిత వైద్య శిబిరంకు విశేష స్పందన

## - ఉచితంగా మందులు పంపిణీ - అల్పాహారం ఏర్పాటు...



విశాఖపట్నం (విజయ భాను న్యూస్) : విశాఖ, పాత నగరంలో ఉన్న వివేకా నంద సంస్థలో.. గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు .దీనికి ప్రజల నుంచి విశేష స్పందన వచ్చింది.. పెద్ద సంఖ్యలో ప్రజలు వైద్య శిబిరానికి విచ్చేశారు. స్నేహ జ్యోతి హెల్త్ కేర్ ఫౌండేషన్ వైద్యులు డాక్టర్ సూర్య తేజ బీపీ, షుగరు, ఇతర వైద్య పరీక్షలు వారికి నిర్వహిం చారు. వైద్య పరీక్షల అనం తరం వారికి ఉచితంగా మందులు అందజేశారు. వైద్య శిబిరానికి విచ్చేసిన వారందరికీ..

వివేకానంద సంస్థ అల్పాహారం ఏర్పాటు చేసింది. పుండరీకాక్షయ్య, ప్రసాద్ నాయుడు, ప్రియా, అంబికా, కిరణ్ తదితరులు వైద్య శిబిరంలో సేవలు అందించారు. జూలై నెలలో రెండో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు తెలియజేశారు. అందరూ సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# సామాజిక భవన నిర్మాణం కొరకు వినతి



గాజువాక (విజయభాను న్యూస్): సామజిక భవనం నిర్మాణం కొరకు గాజువాక నియోజకవర్గ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి కు ఏపీ స్టేట్ యాత వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ , న్యాయవాది అండి బోయిన లక్ష్మి వినతి పత్రాన్ని గురువారం అందజేశారు. గాజువాక నియోజకవర్గం లో 76 వార్డు పరిధిలో నడుపూరు గ్రామం లో పైడిమాంబ యాత, శెట్టిబలిజ సంఘం వారు ఈనెల మూడో తారీఖున యాత కార్పొరేషన్ డైరెక్టర్ అండి బోయిన లక్ష్మికు కమ్యూనిటీ భవన నిర్మాణం కోసం వినతి పత్రం ఇవ్వగా ఆమె ఎమ్మెల్యే నాగిరెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లి భవన నిర్మాణం కు ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు ఆమె ఈరోజు ఎమ్మెల్యే నాగిరెడ్డి దృష్టికి కమ్యూనిటీ భవన నిర్మాణం కొరకు ఆ గ్రామస్తులను సంఘ సభ్యులను మహిళల యువకులు తీసుకొని వెళ్లి వినతి పత్రం అందించారు ఎమ్మెల్యే నాగిరెడ్డి దానికి వెంటనే స్పందించి ఎస్‌డిసి ఆఫీస్ వారికి అక్కడ భవన నిర్మాణం చేసుకొనుటకు అనుమతులు ఇవ్వాలని లేఖను పంపించినట్లు లక్ష్మి తెలిపారు.

ఈ కార్యక్రమంలో యాత శెట్టిబలిజ గౌడ ఈడిగ శ్రీశైన సంక్షేమ సంఘం అధ్యక్షులు అండి బోయిన అప్పారావు, పైడిమాంబ యాత సంఘం అధ్యక్షులు బత్తిన నాగరాజు శంకర్ నారాయణ, పితాని భాస్కర్ పీత వెంకట్రావు, భాను కిరణ్ పీత దేవుడు,పీత సన్యాసి కనకమహాలక్ష్మి, బత్తిన పాప ,సన్యాసమ్మ సంఘ సభ్యులు గ్రామస్తులు మహిళలు యువకులు పాల్గొన్నారు.

## పూడిమడకలో ఘనంగా శ్రీ నాగూరమ్మ తల్లి ఆలయ ప్రారంభం

### - ఆధ్యాత్మక చింతనతోనే గ్రామాలు ప్రశాంతత - ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తిరాజు



అచ్యుతాపురం (విజయ భాను న్యూస్) : ఆధ్యాత్మక చింతనతోనే గ్రామాలు ప్రశాంతంగా ఉంటాయని యల మంచిలి ఎమ్మెల్యే యు.వి.రమణ మూర్తిరాజు (కన్నబాబు రాజు) అన్నారు. మండ లంలో మత్స్యకార గ్రామ మైన పూడిమడకలో గురు వారం ఎమ్మెల్యే కన్న బాబురాజు సొంత నిధులతో నూతనంగా నిర్మించిన శ్రీ నాగూరమ్మ తల్లి ఆలయాన్ని ఆయన చేతులు మీదుగా ప్రారంభించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయాలు నిర్మాణాలు వలన యువత మంచి మార్గంలో పయనిస్తారన్నారు . అనంతరం ప్రజల భాగస్వామ్యంతో భారీ అన్నసమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోనా సంధ్య బుజ్జి , జడ్పీటీసీ లాలం రాంబాబు, కో జడ్పీటిసీ నర్మాల కుమార్ , వైసీపీ మండలపార్టీ అధ్యక్షుడు దేశంశెట్టి శంకరరావు , గ్రామ సర్పంచ్ చేపల సుహాసిని వెంకటరమణ, మాజీ వైస్ ఎంపీపీ ఉమ్మిడి అప్పారావు, అచ్యుతాపురం సర్పంచ్ కూండ్రపు విమలనాయుడు , కో అప్షన్ ఎంపిటీసీ చేపల శ్రీరాములు, మాజీ ఎంపీటీసీ మేరుగు నిర్మల చినరాజులు, వైసిపి నాయకులు పోలవరపు పారునాయుడు, ఉప సర్పంచ్ గంగిరి రవి , వైసిపి నాయకులు సూరాడ ధనరాజు, ఉమ్మిడి జగన్, మేరుగు నరసయ్య, అర్థాల రాము, చోడిపల్లి అప్పలరాజు అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామలక్ష్మణా ఆలయానికి విరాళం



ఆనందపురం(విజయభాను న్యూస్) : ఆనందపురం మండ లంలో గల చందక గ్రామం లో శ్రీ సీతారామ లక్ష్మణా ఆలయానికి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కోరాడ నాగ భూషణ రావు సొంత నిధులు 50,000 రూ. మరియు వారి కుమారుడు వేములవలస ఉప సర్పంచ్ యువ నాయకుడు, కోరాడ నవీన్, చంధక గ్రామం లో గురువారం గ్రామ పెద్దలు, మాజీ సర్పంచ్, పాండ్రంగి అప్పలరాజు చేతుల మీదుగా, గ్రామ పెద్దలకు అందజేసారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ, మన ఆనందపురం మండలం లో ఏ కార్యక్రమం చేయాలన్నా, తమ సొంత నిధులు వెచ్చించి, అనేక దేవాలయాలకు, గ్రామాలకు అవసరమైన,స్కూలుకు, అవసరమైన చోట, గ్రామీణ ప్రాంత ప్రజలకు, ఎన్నో ఉపయోగకరమైన పనులు చేస్తున్నారని, వారికి ఎప్పుడూ మేము గ్రామం తరపున రుణపడి ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో, చందక గ్రామ యువత, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అమరావతిలో వైభవంగా శ్రీవారి ఆలయ మహాసంప్రోక్షణ



పుణ్యాహవచనం, కుంభారాధన, నివేదన, హోమం, మహాపూర్ణాహుతి నిర్వహించారు. ఉదయం 6.30 నుండి 7.15 గంటల వరకు విమాన గోపుర కలశ ఆవాహన చేశారు. ఉదయం 7.50 నుండి 8.10 గంటల మధ్య ఆగమోక్తంగా ప్రాణ ప్రతిష్ట, మహాసంప్రోక్షణ నిర్వహించారు. ఆ తరువాత బ్రహ్మఘోష, వేదశాత్తుమొర నిర్వహించారు. ఉదయం 10.30 నుండి 11 గంటల వరకు ధ్వజారోహణం నిర్వహించారు.

మధ్యాహ్నం 3 నుండి సాయంత్రం 4.30 గంటల వరకు శ్రీనివాస కల్యాణం, సాయంత్రం 4.30 నుండి 5.30 గంటల వరకు ఉత్సవమూర్తుల ఊరేగింపు, ధ్వజావరోహణం, సాయంత్రం 5.30 నుండి 6 గంటల వరకు నిత్య కైంకర్యాలు, రాత్రి 9 గంటలకు ఏకాంత సేవ నిర్వహించనున్నారు.

ఈ కార్యక్రమంలో విశాఖ శారదా పీఠం ఉత్తరాధికారి శ్రీ స్వాత్మా నందేంద్ర సరస్వతి, ఎంపీ సురేష్, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి సత్యనారాయణ, ముఖ్యమంత్రి మంత్రి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె.ఎస్.జవహర్ రెడ్డి, ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి ఎస్ ఎస్ రావత్, దేవాదాయ కమీషనర్ హరిజవహర్ లాల్,ఎమ్మెల్యే శ్రీదేవి, గుంటూరు జిల్లా పరిషత్ చైర్మన్ క్రిష్టిన, బోర్డు సభ్యులు బుర్రా మధుసూదన్ యాదవ్, మల్లాడి కృష్ణారావు, జెఈవోలు సదా బార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్వో నరసింహ కిషోర్, సిఇ నాగేశ్వరరావు, డెప్యూటీ ఈవోలు గుణభూషణ్‌రెడ్డి, విజయ సారథి, గోవింద రాజన్, శ్రీవారి ఆలయ ప్రధానార్చకులు వేణుగోపాల దీక్షితులు, ఆగమ సలహాదారు వేదాంతం విష్ణుభట్టాచార్యులు, తదితరులు పాల్గొన్నారు.





**అథితులకు సన్మానం**

శ్రీవారి ఆలయ మహాసంప్రోక్షణ అనంతరం ఆలయ ముఖమండపంలో గవర్నర్ బిశ్వభూషణ్ హరించందన్ ని టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి శాలువతో సన్మానించి, స్వామివారి చిత్రపటం అందించారు. అనంతరం గవర్నర్ కు వేద పండితులు వేద ఆశీర్వాదం చేశారు.

**చైర్మన్ దంపతులచే అర్చక బహుమానం....**

శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయ మహాసంప్రోక్షణ సందర్భంగా వైదిక క్రతువుల్లో పాల్గొన్న అర్చకులు, వేద పారాయణం దారులను టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి దంపతులు సన్మానించారు. శాలువతో సత్కరించి పంచలు బహూకరించారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారులకు వివరించేందుకు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 8 సంవత్సరాల పాలనకు సంబంధించి ప్రజలతో మమేకమై ప్రజలకు వివిధ సంక్షేమ పథకాల ద్వారా అట్టడుకు వర్గాల వరకు అంత్యోదయ స్ఫూర్తితో ప్రభుత్వ ఫలాలను అందించే దిశగా తీసుకు వచ్చిన అనేక సంక్షేమ పథకాల గురించి కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారులకు వివరించేందుకు ఒక ఆత్మీయ సమ్మేళనం జరిగింది.



బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బిజెపి శాసన మండలి సభ్యులు పివిఎన్.మాధవ్, బీజేపీ విశాఖపట్నం పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి పాల్గొన్న ఈ సమ్మేళనంలో మంత్రి మాట్లాడుతూ వైద్య సదుపాయాలకోసం పేదలు పడుతున్న ఇబ్బందులు గమనించి ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారు ఆయుష్మాన్ భారత్ అనే పథకాన్ని ప్రవేశపెట్టి, ఈ పథకం ద్వారా ప్రజలకు చికిత్స మాత్రమే కాకుండా వ్యాధి నిర్ధారణ పరీక్షలకు కూడా సహాయం అందజేస్తున్నారని అన్నారు. ఆయుష్మాన్ భారత్ కార్డు ఉన్నవారు కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు ఎక్కడైనా ఆసుపత్రులలో చికిత్సను పొందవచ్చని తెలిపారు.అదేవిధంగా ప్రతి కుటుంబానికి సొంత ఇల్లు ఉండాలనే ఉద్దేశ్యంతో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా ఇళ్లను నిర్మిస్తున్నారని, మహిళల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా పేద మహిళలకు ఉచితంగా గ్యాస్ కనెక్షన్లను ఇప్పించారని, హర్ ఘర్ జల్ పథకం ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ఉన్న ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్ ఇప్పించి త్రాగునీటి సమస్యను దూరం చేసారని అన్నారు. భారతీయ జనతా పార్టీలో సామాన్య స్థాయి వ్యక్తులు కూడా రాజకీయాల్లో రాణిస్తారనటానికి తన జీవితమే ప్రత్యేక నిదర్శనమని తెలిపారు. ఈ సందర్భంగా విశాఖ నగరం గురించి వివరిస్తూ విశాఖ చాలా సుందరమైన నగరంగా అభివర్ణిస్తూ, కేంద్ర ప్రభుత్వ విమానయాన విధానం వలన రవాణా సౌకర్యాలు తక్కువ ధరలోనే లభిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గుజరాతి అసోసియేషన్ సభ్యులు మరియు బీజేపీ నాయకులు, కార్యకర్తలు మరియు కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు పాల్గొన్నారు.



## దిశా యాప్ ను డౌన్లోడ్ చేస్తున్న పరవాడ పోలీసులు



పరవాడ (విజయభాను న్యూస్) : ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా మహిళలకు ఆత్మరక్షణ గా ఉండాలని 2019లో దిశా చట్టం తీసుకు రావడం జరిగింది.

స్త్రీలు ఆడపిల్లలపై అత్యాచారాలు లైంగిక వేధింపులతో బాధపడుతున్నవారికి దిశ చట్టం ఎంతో ఉపయోగపడుతుంది.

ఈ దిశా చట్టం ద్వారా దిశ పోలీస్ స్టేషన్ కి కంప్లైంట్ చేయడం ద్వారా 7 రోజుల నుండి 21 రోజుల్లో కోర్టులో విచారణ జరపాలని చట్టం తీసుకొచ్చారు దీనికి ప్రత్యేకించి జిల్లా కి ఒక దిశ పోలీస్ స్టేషన్ ఒక కోర్టు నియమించడం జరిగింది.

దీనికి సంబంధించిన సమాచారాన్ని పరవాడ పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ సత్యనారాయణ నేతృత్వంలో పోలీస్ సిబ్బంది దేశపాత్రునిపాలెం చెక్పోస్ట్ దగ్గర అవగాహన కల్పిస్తు ప్రజలకు దిశా యాప్ ని ప్రతి మొబైల్లో ఉండేలాగా డౌన్లోడ్ చేస్తూ స్త్రీలు కు మరియు ఆడ పిల్లలకు దీనివల్ల కలిగే ఉపయోగాన్ని వివరిస్తున్నారు పోలీసులు చేస్తున్న ఈ ప్రచారాన్ని ప్రజలు ఎంతగానో ఆదరిస్తున్నారు.

## నేడు శ్రీ విశ్వేశ్వరస్వామివారి కళ్యాణం

విశాఖపట్నం (విజయభాను న్యూస్ : జగదాంబ జంక్షన్ సమీపం, వాచ్ హౌస్ కు ఎదురుగా ఉన్న శ్రీ విశ్వేశ్వరస్వామి వారి దేవస్థానంలో ఈ నెల10 నుండి 15వతేదీ వరకు కళ్యాణోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ వంశపారంపర్య ధర్మకర్త బాదంపూడి సూర్యకాంతం, మేనేజర్ అడపా దేవుళ్ళు,ప్రధాన అర్చకులు బాదంపూడి రమేష్ అప్పాజీలు తెలియజేశారు.ఈనెల శుక్రవారం రాత్రి 7.45గంటలకు జ్యేష్ఠ శుద్ధ ఏకాదశి సందర్భంగా శ్రీ శ్రీ విశ్వేశ్వరస్వామి వారు,శ్రీ శ్రీ శ్రీ బాల త్రిపుర సుందరి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవంను ఆలయ ప్రాంగణంలో శోభాయమానంగా నిర్వహి స్తున్నట్లు తెలిపారు. వేదమంత్రాలు మంగళ వాయిద్యాలు మధ్య జరుగు ఈ కళ్యాణ వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని ఆలయ మేనేజర్ అడపా దేవుళ్ళు కోరారు. ఇందుకు అన్నీ ఏర్పాట్లు చేశామన్నారు.



## గ్రామ సచివాలయ వ్యవస్థతో ప్రజల వద్దకే పాలన

**-లగుపర్తి సచివాలయం నూతన భవనం ప్రారంభించిన అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ...**





అనంతగిరి (విజయభాను న్యూస్) : గ్రామ సచివాలయ వ్యవస్థను ఏర్పాటుచేసి, ప్రజల పాలనకు సీఎం జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారని, అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. మండలం లోని లంగుపర్తి పంచాయతీ సచివాలయం భవనాన్ని గురువారం అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ ప్రాంభించారు. ముందుగా లంగుపర్తి పంచాయతీ గిరిజనులు ఎమ్మెల్యేకు గిరిజన సాంప్రదాయంతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గుణ మాట్లాడుతూ... సచివాలయ వ్యవస్థతో పంచాయతీ స్థాయిలో సమస్యలు పరిష్కారమవుతాయని, గతంలో గిరిజనులు తమ సమస్యలు చెప్పుకునేందుకు, ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండేదని, ఇప్పుడు అర్హతగల ప్రతి కుటుం బానికి సంక్షేమ పథకాలు అందుతున్నాయి. వాలంటీర్ నేరుగా ఇంటింటికి వస్తూ, ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై వివరిస్తూ అర్హతగల ప్రతి కుటుంబానికి అందేవిధంగా కృషి చేస్తున్నారని కొనియాడారు. ప్రభుత్వం ముఖ్యంగా మారుమూల గ్రామాల అభివృద్ధి పై దృష్టి సారించదని, విద్య, వైద్యం,రోడ్లు తదితర వాటిపై అభివృద్ధి పై భారీగా నిధులు కేటాయించిందని, గతంలో ఎన్నడు లేని అభివృద్ధి వైసీపీ ప్రభుత్వంలో జరుగుతుందని, ప్రజలు గమనిస్తున్నారని, ఓటు అడిగే హక్కు వైసీపీ ప్రభుత్వానికి ఉందని, నవరత్నాల పథకాలు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ ప్రజల మన్నాలనుసీఎం జగన్ మోహన్ రెడ్డి పొందుతున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జయవర్దిని, సర్పంచ్ సన్యాసిరావు, వైఎస్ఆర్సిపి ఎస్టీసెల్ ఎస్టీసెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగాధర స్వామి, మండల పార్టీ అధ్యక్షుడు ఆనంద్, సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు అప్పారావు, ఎంపీడీఓ నగేష్, పీఆర్ ఏ ఈ మాణిక్యం, తదితరులు పాల్గొన్నారు.

## పండుగ కమిటీ వారిపై పోలీసులు కేసు నమోదు చేయాలి

**రూరల్ అధ్యక్షుడు డి.ఎ.ఎన్ రాజు**

భీమునిపట్నం: మండలం లోని అమనాం గ్రామ దేవత అమ్మవారి పండగలలో బుర్రకథ అనే పేరు చెప్పి మహిళలతో అశ్లీలత డ్యాన్సులు చేయించిన పండుగ కమిటీ వారిపై పోలీసులు కేసు నమోదు చేయాలని రూరల్ అధ్యక్షుడు డి.ఎ.ఎన్ రాజు అన్నారు. గ్రామ దేవత పండగ అంటే ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించాలే కానీ ఈవిధంగా అధికార పార్టీ వారు డాన్సులు చేయించినా పోలీసులు చోద్యం చూస్తున్నారనీ చెప్పారు. ఇప్పటికై పోలీసులు అధికారు పార్టీకి కొమ్ము కాయకుండా కేసు నమోదు చేయాలనీ ఆయన కోరారు.

## బేసన్ ఖీర్ తయారీ విధానం



**బేసన్ ఖీర్ తయారీకి కావలసిన పదార్థాలు**

శనగపిండి: అర కప్పు, నెయ్యి: అర కప్పు, పాలు: లీటరు, చక్కెర: ఒక కప్పు, తరిగిన డ్రైఫ్రూట్స్ (బాదం, జీడిపప్పు, పిస్తా, కిస్మిస్): అర కప్పు, యాలకుల పొడి: అర టీస్పూన్, ఎల్లో ఫుడ్ కలర్: చిటికెడు.

**బేసన్ ఖీర్ తయారీ విధానం**

స్టవ్ మీద కడాయి పెట్టి నెయ్యి వేయాలి. వేడయ్యాక శనగపిండి వేసి పచ్చివాసన పోయేలా వేయించాలి. ఆ పిండిలో తరిగిన డ్రైఫ్రూట్స్, యాలకుల పొడి వేసి మరి కాసేపు వేయించాక పాలుపోసి మరగనివ్వాలి. మరుగుతున్న మిశ్రమంలో చక్కెర, ఎల్లో ఫుడ్ కలర్ జోడించి దగ్గర పడేంతవరకు ఉడికించి దించుకుంటే సరిపోతుంది.

# ఎండలో చల్లగా..



ఆయుర్వేదం ఎండకాలాన్ని గ్రీష్మ రుతువుగా పేర్కొంటుంది. ఇది ఆదాన కాలంలో వస్తుంది. ఈ కాలంలో సూర్యుడు తన తాపంతో మన నుంచి బలాన్ని గ్రహిస్తుంటాడు. ఎండకాలంలో బలాన్ని కలిగించే కఫ దోషం వికృతమవుతూ వస్తుంది. వేడి మూలంగా ఒంట్లో కఫం కరిగిపోయి ద్రవంగా మారుతుంది. ఇది జఠరాగ్నిని చల్లార్చి, అగ్నిమాంద్యానికి దారితీస్తుంది. దీంతో ఆకలి తగ్గుతుంది. తిన్నది సరిగా జీర్ణం కాదు. ఒంట్లో తలెత్తే వ్యాధులన్నింటికీ అగ్నిమాంద్యమే మూలమని ఆయుర్వేదం చెబుతుంది. కాబట్టి ఆహారం విషయంలో జాగ్రత్త అవసరం. శరీర పోషణకు ఆహారమే కీలకం. ఇది శుచిగా, రుచిగా ఉంటే ధాతువులు వృద్ధి చేసి, బలాన్ని కలిగిస్తుంది. అలాగే విహార పరంగానూ జాగ్రత్తలు పాటించాలి. అవసరమైతే ఔషధాలనూ సేవించటం తప్పనిసరి. లఘువుగా.. అంటే తేలికగా జీర్ణమయ్యే ఆహారం తీసుకోవాలి. ఆహారం స్నిగ్ధంగానూ (కాస్త జిడ్డుగా) ఉండాలి. శరీరంలో స్నిగ్ధత్వం లేకపోతే రూక్షత్వం (పొడిబారటం) వస్తుంది. కాబట్టి కాస్త జిడ్డుగా ఉండే నెయ్యి, నూనె వంటి పదార్థాలు మితంగా తీసుకోవాలి. ఇవి జఠరాగ్నిని పెంపొందించి, ఆహారం జీర్ణమయ్యేలా చేస్తాయి. ఎండకాలంలో బచ్చలికూర, కలంబి (క్యాబేజీ), కరివేపాకు, పొట్లకాయ, బీరకాయ, పొన్నగంటి కూర, అరటి పూవు, బూడిద గుమ్మడికాయ, కాకరకాయ వంటి కూరలు తినటం మంచిది. మధుర (తీయని) రసం బలాన్ని కలగజేస్తుంది. ఇది వాతాన్ని తగ్గించి కఫాన్ని వృద్ధి చేస్తుంది. అందువల్ల వేసవిలో మరింత బాగా మేలు చేస్తుంది. కాబట్టి మధురంగా ఉండే పండ్లు, పండ్ల రసాల వంటివి తీసుకోవాలి. పనస, మేడి (అంజీరా), ద్రాక్ష, ఖర్జూరం, దానిమ్మ, బత్తాయి, బాగా పండిన అరటి పండ్లు మంచివి. పేలాల పిండిలో పంచదార కలుపుకొని తింటే ఒంటికి చలువ చేస్తుంది. ఎండకాలంలో గోధుమల ఆహారం ప్రశస్తం. అయితే పూరీల వంటివి కాకుండా గోధుమలు, గోధుమ రవ్వతో అన్నం, ఉప్మా వంటివి చేసుకోవటం మంచిది. ఎండకాలంలో పుల్లటి పెరుగు మంచిది కాదు. తీయటి పెరుగే తినాలి. అవసరమైతే పెరుగులో పంచదార కలుపుకోవచ్చు. వీలుంటే పాలతో చేసిన పాయసాలు తీసుకోవచ్చు. గోరువెచ్చటి పాలలో అటుకులు వేసి, కాసేపయ్యాక తినటమూ మేలు చేస్తుంది. నీటిలో నెయ్యి, పిప్పలి, పచ్చ కర్పూరం, తేనె, పంచదార కలిపి చేసే పంచసార పానకం ఎండకాలంలో మేలు చేస్తుంది. ఇది దాహాన్ని, నీరసాన్ని, మంటను తగ్గిస్తుంది. రాత్రిపూట గ్లాసు నీటిలో రెండు చెంచాల ధనియాలు వేసి నానబెట్టాలి. మర్నాడు పొద్దున ఆ నీటిని తాగాలి. దీంతో ఒంట్లో వేడి బాగా తగ్గుతుంది. చెరుకు రసం తాగటం కన్నా చెరుకు ముక్కలు నమలటం ఇంకా మంచిది. నమిలే సమయంలో లాలాజలంతో కలిసిపోయే రసం దాహాన్ని బాగా తగ్గిస్తుంది. చలువ చేస్తుంది. గ్లాసులో పావు వంతు నిమ్మరసం, మూడొంతుల నీరు కలిపి తాగినా మంచిదే. ఇందులో కాస్త జిలకర పొడి కూడా కలుపుకొంటే మరింత మేలు. మూడు పాళ్లు పెరుగు, ఒక వంతు నీరు కలిపి చిలక్కొట్టి చేసిన మజ్జిగ (తక్రం) తేలికగా జీర్ణమవుతుంది. ఆకలిని పెంచుతుంది. అయితే దీన్ని మితంగానే తీసుకోవాలి. ఉదయం పూట స్నానం చేయటానికి ముందు ఒంటికి కొబ్బరి నూనె రాసుకుంటే శరీరం చల్లగా ఉంటుంది. ప్రశాంతత చేకూరుతుంది. రాత్రి పడుకునే ముందు మాడు మీద, పాదాలకు కొబ్బరినూనె రాసుకుంటే నిద్ర బాగా పడుతుంది. ఎరుపు, నారింజ, ముదురు పసుపు, నలుపు రంగు దుస్తులు వేడిని పట్టి ఉంచి పిత్తదోషం పెరిగేలా చేస్తాయి. కాబట్టి ఎండకాలంలో తెలుపు, నీలం, ఊదా, ఆకుపచ్చ రంగు దుస్తులు ధరించటం మంచిది.

వడదెబ్బ నివారణకు మంచి గంధం బాగా ఉపయోగపడుతుంది. ముందు గంధం చెక్కను సాన మీద అరగదీయాలి. ఒక చెంచా గంధం ముద్దను గ్లాసు నీటిలో కలిపి ఉదయం, సాయంత్రం తాగితే వడదెబ్బ తగలకుండా కాపాడుతుంది. మంచి గంధాన్ని కొబ్బరి నూనెలో కలిపి చర్మానికి రాసుకుంటే ఎండ తాపం తట్టుకోవటానికి తోడ్పడుతుంది. దీంతో చెమట వాసన కూడా తగ్గుతుంది.

# ముఖఛాయను పెంచే శనగపిండి పేస్ ప్యాక్



ముఖ ఛాయను, అందాన్ని పెంచే అద్భుతమైన ఫేస్ ప్యాక్ లలో శనగపిండి ఫేస్ ప్యాక్ కు మించింది మరొకటి లేదు. కెమికల్స్ కు దూరంగా , సహజపద్ధతిలో అందమైన ముఖం కోసం శనగపిండితో ఒక్కసారి ఈ ప్యాక్ ను ట్రై చెయ్యండి. ఇందుకోసం మీ దగ్గర శనగపిండి, పాలు, పసుపు ఉంటే చాలు. రెండు స్పూన్ల శనగపిండికి అదే మొత్తంలో పచ్చి పాలను, కొద్దిగా పసుపును జత చేసి ముఖానికి పట్టించండి. ఆరిన తర్వాత చల్లటినీటితో ముఖం కడిగేసుకుంటే సరి. ఇలా తరచూ చేస్తూ ఉంటే తేడా మీరే గమనిస్తారు. శనగపిండి, బియ్యప్పిండి, రోజ్ వాటర్ కలిపి ముఖానికి రాసుకొని కాసేపు మర్దనా చేస్తే ముడతలు తగ్గుతాయి. శనగ పిండి, పాలు, నిమ్మరసం కలిపి ముఖానికి రాసుకుంటే కూడా మంచి ఫలితం ఉంటుంది. ఇందులో నిమ్మరసం ట్యాన్ ని తగ్గిస్తుంది. పాలు ముఖంపై పేరుకున్న మృతకణాలను తొలగిస్తుంది. మరియు ముడతలు తగ్గిస్తుంది. టేబుల్ స్పూన్ శనగపిండి, పెరుగు, పసుపు కలిపి ఫేస్ కి అప్లై చేసుకొని 15 నిమిషాల తరువాత కడిగేయాలి. ఇలా వారానికి రెండుసార్లు చేస్తే ముఖం కాంతివంతంగా మారుతుంది.

# పచ్చి మిర్చి వల్ల కలిగే ప్రయోజనాలు







పచ్చిమిర్చి వంటల్లో ఎక్కు వగా వాడతారు. అయితే పచ్చిమిర్చి తింటే అలర్స్ వచ్చే ప్రమాదాలు ఎక్కువ అని అంటుంటారు. డయబెటిక్ రోగులు కూడా వీటికి దూరంగా ఉండాలంటూ హెచ్చరిస్తుంటారు. అయితే పచ్చి మిర్చి వలన ఎన్నో ప్రయోజనాలున్నాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.పచ్చిమిర్చిలో విటమిన్ సీ ఎక్కువగా ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచడంలో ప్రధాన పాత్ర పోషిస్తుంది. అలాగే గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. పచ్చిమిర్చిలో కేలరీలు తక్కువగా ఉంటాయి. వీటిని రోజూవారీ ఆహారంలో తీసుకుంటే జీవక్రియ ోగ్యంగాఉంటుంది.పచ్చిమిర్చిలో యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. పచ్చిమిర్చి తినడం వల్ల ప్రోస్టేట్ సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశాలు కూడా తగ్గుతాయి.పచ్చిమిర్చి కొలెస్ట్రాల్ ను తగ్గించడమే కాకుండా.. రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. దీంతో రక్తం గడ్డకట్టే ప్రమాదాన్ని తగ్గిస్తుంది. గుండె సంబంధిత వ్యాధులకు కూడా చెక్ పెడుతుంది. పచ్చిమిర్చిలో క్యాప్సైసిన్ అనే మూలకం ఉంటుంది. ఇది ఆహరపు రుచిని పెంచుతుంది. కానీ మెదడులోని ఒక భాగమైన హైపోథాలమస్ ను ప్రభావితం చేసిన వెంటనే శరీర ఉష్ణోగ్రతను తగ్గిస్తుంది. భారతదేశంలోని అత్యంత హాటెస్ట్ ప్రదేశాలలో కూడా పచ్చిమిరపకాయలు సమృద్ధిగా తినడానికి కారణం ఇదే. వీటిలోని క్యాప్సైసిన్ రక్త ప్రసరణను సమతుల్యంగా ఉంచుతుంది. దీనివల్ల జలుబు, సైనస్ ఇన్ఫెక్షన్ల ప్రమాదం తగ్గుతుంది. అల్సర్‌తో బాధపడుతున్న వ్యక్తులు మసాలా ఆహారాన్ని తినడం కష్టం అయినప్పటికీ, పచ్చి మిరపకాయలు తీసుకోవడం వల్ల బొబ్బలు త్వరగా నయమవుతాయి. పచ్చిమిర్చిలో విటమిన్ సి, బీటా కెరోటిన్ పుష్కలంగా ఉండటం వల్ల పచ్చిమిర్చి కళ్ళు, చర్మానికి చాలా మేలు చేస్తుంది.పచ్చిమిర్చిని చల్లగా, చీకటి ప్రదేశాలలో ఉంచాలి. గాలి, కాంతికి గురికావడం వలన దాని విటమిన్‌ను నాశనం చేస్తుంది.పచ్చిమిర్చి రక్తంలో షుగర్ లెవల్స్?ను కంట్రోల్?లో ఉంచుతాయి. డయాబెటిక్ రోగులు పచ్చిమిర్చిని తినడం మంచిదే. వీటి ద్వారా ఐరన్ పుష్కలంగా లభిస్తుంది. పచ్చిమిర్చిని తినడం వలన బోలు ఎముకల వ్యాధి ప్రమాదం కూడా తగ్గుతుంది.

# మందారం.. చాలా మంచిది!

మందారంతో జుట్టు ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. పెరట్లో పూసే మందార పూలు కేశ సౌందర్యాన్ని రెట్టింపు చేస్తాయి. మందార నూనె జుట్టును నల్లగా మార్చడమే కాదు, తెల్ల జుట్టు రాకుండా అరికడుతుంది. దీనికోసం వందలు, వేలు ఖర్చు పెట్టాల్సిన పన్లేదు. మందార తైలం తయారీ చాలా సులభం. ఈ పూలను స్వచ్ఛమైన కొబ్బరి నూనెలో వేసి సన్నని మంట మీద ఐదారు నిమిషాల పాటు మరిగించాలి. చల్లారాక డబ్బా లోకి తీసుకుని, వారానికి రెండుసార్లు మాడుకు, జుట్టుకు పట్టించి తలస్నానం చేస్తే సరిపోతుంది. ఇంట్లోనే చెట్టు ఉంటే మందార ఆకులను కూడా నూనెలో మరిగిం చుకుని వాడొచ్చు. అంతేకాదు, వేడి నూనెలో పూలను కొద్దిసేపు నాన బెట్టినా, సారమంతా అందులో ఇంకుతుంది. ఇలా నూనెతోపాటు మందార పూలగుజ్జులో తేనె, పెరుగు కలుపుకొని హెయిర్ ప్యాక్ వేసుకున్నా జుట్టు నిగనిగలాడుతుంది.







# ఈ ఆహారంతో తీరైన ఆకృతి సొంతం!



మనం తీసుకునే ఆహార పదార్థాలపై నియంత్రణ సాధించడం ద్వారా కొవ్వును సులభంగా కరిగించవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. బరువు తగ్గేందుకు కొందరు జిమ్‌ల్లో కొవ్వు కరిగేలా ఎక్సర్‌సైజులు చేస్తూ చెమట చిందిస్తే మరికొందరు ధూమపానం, మద్యపానం వంటి అలవాట్లను మానేయడం ద్వారా ఆశించిన ఫలితాలు రాబడుతుంటారు. వీటితో పాటు ఆహార నియమాల్లో మార్పుల తోనూ పొట్ట తగ్గించుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

తక్కువ క్యాలరీలతో కూడిన ఆహారం తీసుకుంటే తీరైన శరీరాకృతితో పాటు మెరుగైన ఆరోగ్యాన్నీ సొంతం చేసుకోవచ్చు. తక్కువ మోతాదులో తక్కువ క్యాలరీలతో కూడిన ఆహారంతో పాటు క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ద్వారా పొట్ట తగ్గించుకోవచ్చు. ఇక కార్బోహైడ్రేట్ల స్ధానంలో ప్రొటీన్లను అధికంగా తీసుకోవాలి. కార్బోహైడ్రేట్లు, రిఫైన్డ్ చక్కెరలను తగ్గించి వాటి స్ధానంలో ప్రొటీన్లను తీసుకుంటే కండర పుష్టితో పాటు ఆకలి తగ్గి తరచూ ఆహారం తీసుకోవడం తగ్గిస్తారు.

ఇక పండ్లు, కూరగాయలు, ఆకుకూరల్లో ఉండే సూక్ష్మపోషకాలు శరీర బరువును అదుపులో ఉంచేందుకు తోడ్పడతాయి. వీటిలో ఉండే యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్ బరువును నియంత్రించడంతో పాటు శారీరక ఆరోగ్యానికి ఉపకరిస్తాయి. ఇక సోడాలు, శీతల పానీయాలకు దూరంగా ఉండాలి. వీటిలో ఉండే రిఫైన్డ్ చక్కెరలు, కృత్రిమ స్వీటెనర్లు కొద్దిసమయంలోనే పొట్ట పెరిగేందుకు దారితీస్తాయి. వీటిస్ధానంలో నీరు, హెర్బల్ టీ తాగడం వల్ల శరీరాన్ని డీహైడ్రేషన్ బారినపడకుండా కాపాడటంతో పాటు బరువు పెరగడాన్ని నిరోధిస్తాయి.

వేరుశనగ ఆరోగ్యానికి చాలా మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. వేరుశనగ ఒబేసిటీ సమస్యని తగ్గిస్తుంది. చర్మానికి, జుట్టుకి కూడా ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. బరువు తగ్గడానికి కూడా వేరుశనగ బాగా ఉపయోగపడుతుంది. వేరుశనగ తీసుకోవడం వల్ల ఎలాంటి ప్రయోజనాలున్నాయో ఇప్పుడు తెలుసుకుందాం.

-



# పల్లీలతో ఆ సమస్యలకు చెక్



వేరుశనగ ఒబేసిటీ సమస్యను తగ్గిస్తుంది.

- రోజుకి ఒకటి లేదా రెండు స్పూన్ లు పల్లీలు తినడం వల్ల బరువు తగ్గవచ్చు.

- మహిళలు ప్రెగ్నెన్సీ సమయంలో వేరుశనగ తీసుకుంటే మంచిది. వేరుశనగ ఫెర్టిలిటీని పెంచుతుంది. అలాగే కడుపు నొప్పిని కూడా తగ్గిస్తుంది. పల్లీలను నీళ్ళల్లో నానబెట్టుకుని గర్భిణిలు తింటే మంచిది.

- పల్లీల నూనె చర్మానికి అప్లై చేసుకోవడం వల్ల ముడతలు తగ్గుతాయి. అలాగే చర్మం ఎంతో బాగుంటుంది. పల్లీల నూనెలో కొద్దిగా నిమ్మ రసం వేసుకొని ముఖానికి అప్లై చేసుకుని 10 నిమిషాల పాటు ఉంచి ఆ తరువాత ముఖాన్ని కడిగేసుకుంటే మీ ముఖం అందంగా మారుతుంది.- పల్లీల నూనె జుట్టుకి ఎంతో మేలు చేస్తుంది. చుండ్రుని కూడా ఇది తగ్గిస్తుంది. కొద్దిగా నీళ్లని నూనెలో వేసుకుని కలుపుకుని వారానికి మూడు సార్లు తలకు పట్టిస్తే జుట్టుకి మంచిది.

# పుట్టగొడుగులు ఆరోగ్యానికే కాదు.. అందాన్ని కూడా పెంచుతాయని తెలుసా!!






సంప్రదాయ చైనా వైద్యంలో పుట్ట గొడుగుల్ని బాగా వాడేవారు. పుట్ట గొడుగుల్లో పోషకాలు అపారం. యాంటీ ఆక్సిడెంట్లు, వాపులు తగ్గించే గుణాలూ ఎక్కువే. ఇదో గొప్ప సౌందర్య సాధనమనీ నిర్ధా రణ అయ్యింది. దీంతో అనేక ఉత్పత్తులువెల్లువెత్తు తున్నాయి.

పుట్టగొడుగులోని 'ట్రెమెల్లా' అనే పదార్థం నుంచి తీసిన నూనె.. చర్మాన్ని తేమగా, మృదువుగా ఉంచుతుంది. వృద్ధాప్య లక్షణాలను హరిస్తుంది.

పుట్టగొడుగుల లేపనం రాయడం వల్ల పొడిబారిన చర్మం తేమగా ఉంటుంది. పుట్టగొడుగుల పొడిని ఫేషియల్ మాస్క్‌గా ఉపయోగిస్తారు. ఇది జిడ్డును తొలగిస్తుంది. చర్మ రంధ్రాలలో పేరుకుపోయిన మలినాలను వదలగొడుతుంది.

పుట్టగొడుగుల నుంచి తీసిన ప్రొటీన్‌తో హెయిర్ కండిషనర్ తయారు చేస్తారు. ఇది కుదుళ్లను శుభ్రం చేస్తుంది. పుట్టగొడుగుల నుంచి తయారు చేసే మాయిశ్చరైజర్ కళ్లకింద వచ్చే ఐ బ్యాగ్స్‌పై సానుకూల ప్రభావం చూపుతుంది.

# శాస్త్రోక్తంగా సింహగిరి పై శ్రీ సీతారామచంద్ర ఆలయ నూతన ధ్వజస్తంభం ప్రతిష్ట కార్యక్రమం

**ముఖ్య అతిధులుగా శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి మరియు అశోక్ గజపతి రాజు**





సింహాచలం (విజయభాను న్యూస్) : శ్రీ వరాహ లక్ష్మీ నరసింహస్వామి వారి అనుబంధ దేవాలయం అప్పన్న గంగదార వద్ద గల శ్రీ సీతారమచంద్రస్వామి వారి ఆలయంలో నూతనంగా ధ్వజ స్తంభం ప్రతిష్ట కార్యక్రమానికి శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి మరియు శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ ధర్మకర్త అశోక్ గజపతి రాజు ముఖ్య అతిథిగా హాజరై ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈ ఓ ఎం వీ సూర్య కళ ట్రస్టు బోర్డు సభ్యులు గంట్ల శ్రీనుబాబు ఇతర ట్రస్టు బోర్డు సభ్యులు దేవస్థానం అధికారులు వైధికులు పాల్గొన్నారు

# గీతం వేదికగా అంతర్జాతీయ చెస్ టోర్నమెంట్

**విశాఖ చేరుకున్న విదేశీ గ్రాండ్ మాస్టర్స్**

సాగర్‌నగర్ (విజయభాను న్యూస్) : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేధికగా విశాఖ చెస్ అసోసియేషన్, గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం సహకారంతో ఆంధ్ర చెస్ అసోసియేషన్ నిర్వహిస్తున్న " గీతం యూనివర్సిటీ 3వ వైజాగ్ గ్రాండ్ మాస్టర్స్ చెస్ టోర్నమెంట్ -2022"ను జూన్ 10 నుంచి 17వ తేదీ వరకు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు పోటీల డైరక్టర్, ఆంధ్ర చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.వి.వి.శర్మ తెలిపారు. ప్రపంచ చదరంగ సమాఖ్య (ఫైడ్) మరియు అఖిల భారత చదరంగం సమాఖ్య పర్యవేక్షణలో ఈ పోటీలను మూడు కేటగిరిలలో నిర్వహిస్తున్నామని, పోటీలలో పాల్గొనేందుకు 1000 మంది క్రీడాకారులు హాజరవుతున్నారని ఆయన పేర్కొన్నారు. కేటగిరి-ఎ లో 12 దేశాలు నుంచి 150 మంది ఫిడే రేటింగ్ కలిగిన క్రీడాకారులు పాల్గొంటున్నారని ముఖ్యంగా 15 మంది గ్రాండ్ మాస్టర్స్, 14 మంది ఇంటర్నేషనల్ మాస్టర్స్, ఇద్దరు మహిళా ఇంటర్నేషనల్ మాస్టర్స్, 7 గురు ఫిడే మాస్టర్స్, ఇద్దరు మహిళా ఫిడే మాస్టర్స్, ఇద్దరు కేండిడేట్ మాస్టర్స్ పోటీలకు హాజరవుతున్నట్లు వెల్లడించారు. పోటీలలో అంతర్జాతీయ స్థాయి క్లాసికల్ ఫిడే రేటింగ్ కలిగిన గ్రాండ్ మాస్టర్స్ భారత్, తజికిస్తాన్, జార్జియా, బెలారస్, బంగ్లాదేశ్, వియత్నాన్, అజరబైజాన్ దేశాలకు చెందిన గ్రాండ్ మాస్టర్స్ పాల్గొంటున్నారని తెలిపారు.

పోటీలు జూన్ 10వ తేదీ సాయంత్రం 4 గంటలకు గీతంలోని శివాజీ ఆడిటోరియంలో గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ ముఖ్యఅతిధిగా హాజరై ప్రారంభిస్తారని తెలిపారు. పోటీల ఛీఫ్ ఆర్బిటర్‌గా అంతర్జాతీయ ఆర్బిటర్ రవిచంద్రన్ వ్యవహరిస్తారని తెలిపారు.

# గిరిజన ప్రాంతంలో ఏయూ డిజిటల్ పీజీ కేంద్రం

*- ఆన్‌లైన్‌లో మరిన్ని కోర్సులు నిర్వహణ - జిఇఆర్ పెంపునకు డిజిటల్ సాంకేతికత సహకారం*

*- వీసీ పి.వి.జి.డి ప్రసాద రెడ్డి*

ఆంధ్రవిశ్వవిద్యాలయం (విజయభాను న్యూస్) : గిరిజన ప్రాంతాలలో ఆంధ్రవిశ్వవిద్యాలయం డిజిటల్ పీజీ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తుందని వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. గురువారం మద్యాహ్నం ఏయూ పాలక మండలి సమావేశ మందిరంలో టాలెంట్ ఎడ్జ్ ఎడ్యుకేషన్‌వెంచర్స్ సంస్థతో అవగాహన ఒప్పందం చేసుకున్నారు. ఏయూ దూరవిద్య కేంద్రం నుంచి బీకాం, ఎంఏ కోర్సులను ఆన్‌లైన్ విధానంలో నిర్వహించే దిశగా ఈ అవగాహన ఒప్పందం చేసుకున్నారు. అనంతరం వీసీ పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ త్వరలో బిబిఏ, ఎంబిఏ, ఫుడ్ సైన్స్, ఎన్విరాన్‌మెంటల్‌సైన్స్ కోర్సులను డిజిటల్, ఆన్‌లైన్, బ్లెండెడ్ విధానంలో అందించే దిశగా పనిచేయాలని సూచించారు. ఏయూ ఇంజనీరింగ్ విద్యార్థులకు పలు కోర్సులను ఆన్‌లైన్ విధానంలో నిర్వహించే విధంగా ప్రణాళిక చేయాలని సూచించారు. అకడమిక్ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్ విధానాన్ని ప్రోత్సహిస్తూ ప్రముఖ విశ్వవిద్యాలయాలతో సంయుక్తంగా కోర్సులను అందిస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియోను 70 శతానికి పెంచాలని లక్ష్యంగా నిర్ణయించారని, లక్ష్యాన్ని చేరుకునే దిశగా మౌళికవసతుల పెంపు చేయడం జరుగుతోందన్నారు. నిర్ధారిత లక్ష్యాలను చేరుకోవడానికి డిజిటల్ సాంకేతికత కొంత ఉపయుక్తంగా నిలుస్తుందన్నారు.ఎక్కువ శాతం మంది విద్యార్థులు ఉన్నత విద్యలో అడుగిడటానికి ఆన్‌లైన్ కోర్సులు ఉపయుక్తంగా నిలుస్తున్నాయన్నారు. అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలతో సమానంగా ఆన్‌లైన్ విద్యను అందించడానికి ఏయూ సిద్దంగా ఉందన్నారు.



కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, దూరవిద్య కేంద్రం సంచాలకులు ఆచార్య కె.విశ్వేస్వర రావు, కంప్యూటర్ సెంటర్ సంచాలకులు ఆచార్య కె.రమా సుధ, టాలెంట్ ఎడ్జ్ సంస్థ సిఇఓ నీలేష్ ఎం లోయల్కర్, మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దమ్ము, ధైర్యం ఉంటే లోకేశ్, టీడీపీ నాయకులు

# గడప గడపకు రావాలి..

*- 54వార్డు లో గడప గడపకు మన ప్రభుత్వము కార్యక్రమంలో కె.కె రాజు*



కంచరపాలెం (విజయభాను న్యూస్): గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 54వార్డు కంచరపాలెం-2 సచివాలయం 1086269 రెడ్డి కంచరపాలెం,సన్ రైస్ క్లబ్,వివేకానంద వీది,ప్రాంతాల్లో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త,రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు 54వార్డు కార్పొరేటర్ చల్లా రజిని & ఈశ్వరరావు తో కలిసి పర్యటించారు. కార్యక్రమంలో బాగంగా ఇంటింటికి వెళ్ళి ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ - ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పర్యటించారు. ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ దేశ చరిత్ర లో రాష్ట్ర చరిత్రలో ఎన్నడు లేని విధంగా అధికారంలో ఉన్న ప్రభుత్వం నుండి ఎమ్మెల్యేలు ప్రజా ప్రతినిధిలు గడప గడపకు మన ప్రభుత్వము కార్యక్రమం ద్వారా ప్రజల వద్దకు నేరుగా వెళ్ళి వాళ్ళ సమస్యలు తెలుసుకుంటూ పరిష్కరించే దిశగా అడుగులు వేస్తున్నారని.ఇటువంటి మంచి పనులు చేస్తున్న ప్రభుత్వాన్ని విమర్శించెందుకు లోకేష్ మరియు వాళ్ళ తోత్తులు బయలుదేరారని అన్నారు. అంతే కాకుండా పదవ తరగతి చదువుతున్న పిల్లలతో రాజకీయాలు చేస్తున్నారని,దమ్ము ధైర్యం నిబద్ధత ఉంటే లోకేశ్ మరియు టీడీపీ నాయకులకు సవాలు విసురుతు తమతో పాటు గడప గడపకు ప్రజలు వద్దకు రమ్మని అన్నారు.ప్రజలు వద్దకు వస్తే ప్రజలు లోకేశ్ ను మరియు టీడీపిని నాయకులను వెంటాడి వెంటాడి కొడతారని కాబట్టి ఇప్పటికైనా ఇంకిత జ్ఞానంతో వ్యహరించి నిజాయితీగా రాజకీయాలు చెయ్యాలని లేకపోతే మీ స్థిరనివాసంకే పరిమితం అవ్వల్సి ఉంటుందని అన్నారు.ఈ డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్,కార్పొరేటర్లు కె.అనిల్ కుమార్ రాజు,కె.కామేశ్వరి,కో-ఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు,రాష్ట్ర యాత కార్పొరేషన్ చైర్మన్ పిల్లి సుజాత,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిరణ్ రాజు,వార్డు అధ్యక్షులు నీలి రవి,కె.పి రత్నాకర్,పైడి రమణ, దుప్పలపూడి శ్రీనివాసరావు,డైరెక్టర్లు నూకరాజు,రాయుడు శ్రీను,శివ గణేష్,సీనియర్ నాయకులు,అనుబంధ సంఘాల అధ్యక్షులు & సభ్యులు,54వార్డు నాయకులు చిరంజీవి,రమణ బాబు, సోమేష్, వి.శ్రీనివాస్, బాల, కె.రమణమ్మ,దిలీప్,జగదీశ్, తదితరులు పాల్గొన్నారు.




# ఉత్తమ ప్రతిభ కనబరచిన జిల్లాలకు అవార్డుల ప్రదానం



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : డి.ఎస్.డి.పి 2020-21 అవార్డు అందుకున్న ప్రకాశం, విశాఖ జిల్లా కలెక్టర్లు డిస్ట్రిక్ట్ స్కిల్ డెవలప్మెంట్ ప్లాన్ 2020-21 అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్ లో జరిగింది. కేంద్ర నైపుణ్యాభివృద్ధి మరియు వ్యవస్థాపకత మంత్రిత్వ శాఖ నైపుణ్యాభివృద్ధి ప్రణాళిక కు సంబంధించి ఉత్తమ ప్రతిభ కనబరచిన జిల్లాలకు ఈ అవార్డును ప్రదానం చేస్తుంది.

ఆంధ్రప్రదేశ్ రాష్టం నుండి ప్రకాశం, విశాఖ జిల్లాలు ఈ అవార్డుకు ఎంపికయ్యా యి. ప్రకాశం జిల్లా తరపున కలెక్టర్ దినేష్ కుమార్, విశాఖ జిల్లా తరపున స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనిత అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో డీ.డీ.యు - జి.కె.వై, సి.డి.ఏ.పి, ఆర్.సి.టి కార్యక్రమా లను అనుసంధానం చేయడం జరిగిందన్నారు. నైపుణ్యాభివృద్ధి, సంబంధిత ప్రణాళి కలు, కార్యక్ర మాలు, శిక్షణలో అనుసరిస్తున్న విధానాలు, పద్ధతులు - వాటి మధ్య అంతరాలను, అంతరాలకు కారణాలను గుర్తించామన్నారు. ప్రకాశం జిల్లాలో అభివృద్ధి, ఉద్యోగ కల్పన విషయంలో అధిక సామర్థ్యం కల 3 రంగాలు - అక్వాకల్చర్, గనులు, వస్త్ర పరిశ్రమ (టెక్స్టైల్స్) అని పేర్కొన్నారు.

జిల్లాలో 3500 మందికి నైపుణ్య శిక్షణ ఇవ్వగా 2800 మందికి ఉద్యోగాలు వచ్చాయని, వారిలో 95% వచ్చిన ఉద్యోగాలలో కొనసాగు తున్నారని వెల్లడించారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశ పెట్టిన గ్రామ / వార్డు సచివాలయ వ్యవస్థ తమ కార్యక్రమాలలో ప్రముఖ పాత్ర పోషిస్తోందన్నారు. ప్రతి 2000 మందికి ఒక సచివాలయం ఉందని, ప్రకాశం జిల్లాలో 719 సచివాలయాలు ఉన్నాయని తెలిపారు. ఈ సచివాలయాలు నిరుద్యోగం, నైపుణ్యాల లేమి మొదలగు విషయాలకు సంబంధించిన సమాచార సేకరణంంకు, డేటాబేస్ తయారీకి తోడ్పడి గ్రామీణా భివృద్ధి, గ్రామాలలో అనుకూల గుణాత్మక పరివర్తనకు కారణమవుతున్నాయని పేర్కొన్నారు.

నైపుణ్య శిక్షణ ద్వారా యువతను గ్రామీణ, నగర ఆర్థిక వ్యవస్థలో భాగం చేయడమే తమ లక్ష్యమ న్నారు.

తమ కార్యక్రమాలకు చేయుతనం దించిన జాతీయ నైపుణ్యాభివృద్ధి మండలికి ధన్యవాదాలు తెలియజేశారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com